గూడూరును... నెల్లూరు జిల్లాలో కలుపుతాం

- ఎమ్మెల్యే పాశం సునీల్‌కుమార్



ఉచిత గ్యాస్ సిలెండర్ల పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే పాశం

కోట, నవంబర్ 1 ప్రభాతవార్త : గూడూరు నియోజకవర్గాన్ని త్వరలోనే నెల్లూరు జిల్లాలో విలీనం చేస్తామని గూడూరు ఎమ్మెల్యే పాశం సునీల్ కుమార్ చెప్పారు. శుక్రవారం కోట మండలం వెంకన్నపాలెం గ్రామంలో సర్పంచ్ కూకర్ల మధు యాదవ్ ఆధ్వర్యంలో ఉచిత సిలిండర్ల పంపిణీ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే విచ్చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీలలో భాగంగా గ్యాస్ సిలిండర్లు ఉచితంగా పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. ఒక్క కోట మండలంలోనే పొదుపులక్ష్మి గ్రూపుల కింద 24 కోట్ల రూపాయలు రుణాలుగా ఇచ్చినట్లు తెలిపారు. త్వరలోనే మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం కల్పించబోతున్నట్లు ప్రకటించారు. 45 సంవత్సరాలు నిండిన ప్రతి మహిళకు నెలకు రూ.1500 చొప్పున పెన్షన్ ఇవ్వడం, తల్లికి వందనం పథకంలో భాగంగా ఎంత మంది పిల్లలు చదువుకుంటే అందరికీ ఈ పథకం వర్తిస్తుందని చెప్పారు. తెలుగుదేశం పార్టీ సభ్యత్వం తీసుకుంటే ఏదైనా ప్రమాణంలో మరణిస్తే రూ.5 లక్షలు, మరో రూ.10 లక్షలు కూడా ఇవ్వడం జరుగుతుందన్నారు. కోట మండలంలో నాయకులు, కార్యకర్తలు కష్టపడి తనకు 3 వేలకు పైగా మెజార్టీ ఇచ్చారని తెలిపారు. తాను జీవితాంతం పేద ప్రజలకు సేవ చేస్తానని చెప్పారు. ఎంఎల్‌సి మేరిగ మురళీధర్ రౌడీ రాజ్యం అని ఆరోపించడం..తగదన్నారు. అధికారం లేకపోయినా వైసీపీ నాయకులే మా కార్యకర్తలను చంపేస్తున్నారని చెప్పారు. వెంకన్నపాలెం సర్పంచ్ మధుయాదవ్, చిల్లకూరు దశరథరామిరెడ్డి, మండల కన్వీనర్ సర్వోత్తమరెడ్డి, జలీల్ అహ్మద్, చెంగలరావు, తహశీల్దార్ జయజయరావు, ఎంపిడిఓ వేణు, ఎపిఎం అనిల, ఇతర శాఖల అధికారులు పాల్గొన్నారు.

తిరుపతి - చిత్తూరు
తెలుగు జాతీయ దినపత్రిక
వార్త

ఉచిత గ్యాస్ కనెక్షన్లతో...

మహిళల కళ్ళల్లో ఆనందం

-ప్రారంభోత్సవంలో జిల్లా ఇన్‌ఛార్జీ మంత్రి రాంప్రసాద్‌రెడ్డి

ఉచిత గ్యాస్ సిలెండర్ల పంపిణీ సభలో మాట్లాడుతున్న జిల్లా ఇన్‌ఛార్జీ మంత్రి రాంప్రసాద్‌రెడ్డి

గుడిపాల, నవంబర్ 1 ప్రభాతవార్త: రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మహిళల కళ్ళల్లో ఆనందం చూడటానికే ఉచిత గ్యాస్ రీఫిల్లింగ్ కార్యక్రమానికి శ్రీకారం చుట్టారని జిల్లా ఇన్‌ఛార్జీ మంత్రి, రాష్ట్ర రవాణా శాఖ మంత్రి రాంప్రసాద్‌రెడ్డి అన్నారు. గుడిపాల జడ్పీ ఉన్నత పాఠశాలలో శుక్రవారం ఏర్పాటు చేసిన బహిరంగ సభలో దీపం-2 కార్యక్రమంను రాష్ట్ర రవాణా శాఖ మంత్రి రాంప్రసాద్‌రెడ్డి కలెక్టర్ సుమిత్‌కుమార్, చిత్తూరు ఎమ్మెల్యే గురజాల జగన్మోహన్‌నాయుడు, పూతలపట్టు ఎమ్మెల్యే డాక్టర్ కలికిరి మురళీమోహన్‌లతో కలిసి లాంఛనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మహిళలను ఉద్దేశించి మంత్రి రాంప్రసాద్‌రెడ్డి మాట్లాడుతూ సిఎం నారా చంద్రబాబునాయుడు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు నిరుపేద ప్రజలకు సంక్షేమ పథకాలను ఒకొక్కటిగ అమలు చేస్తోందని, ఇందులో భాగంగానే దీపావళి పండుగ పురస్కరించుకుని లక్షాలాది మంది మహిళల కళ్ళల్లో ఆనందం చూడటానికి దీపం-2 కనెక్షన్ల పథకంను నిర్వహించడం జరుగుతున్నదన్నారు. దీపం పథకం సృష్టికర్త సిఎం చంద్రబాబునాయుడు అని, కట్టెల పొయ్యి మీద వంటలు చేసుకునే మహిళల బాధలను అర్థం చేసుకుని 1990 సంవత్సరంలోనే దీపం పథకం అమలు చేశారన్నారు. సిఎం నారా చంద్రబాబునాయుడు లక్షలాది మంది మహిళల కుటుంబాల్లో వెలుగులు నింపిన ప్రదాన అన్నారు. చిత్తూరు జిల్లా నుండి శ్రీకాకుళం జిల్లా వరకు పోర్టులు, పరిశ్రమలు ఏర్పాటు చేయడానికి సిఎం కంకణం కట్టుకొని అడుగులు వేస్తున్నారన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు అర్హులైన తెల్ల రేషన్ కార్డుదారులందరికీ ఏడాదికి నాలుగు ఉచిత గ్యాస్ సిలెండర్లు ఇచ్చే కార్యక్రమంను ప్రస్తుతం శ్రీకారం చుట్టారని, మిగిలిన హామీలను సైతం ఒకొక్కటిగా సిఎం నారా చంద్రబాబునాయుడు అమలుకు శ్రీకారం చుట్టనున్నారన్నారు. పూతలపట్టు ఎమ్మెల్యే డాక్టర్ కలికిరి మురళీమోహన్ మాట్లాడుతూ ఎన్నికల్లో గెలిస్తే సూపర్ సిక్స్ అమలు చేస్తామని సిఎం నారా చంద్రబాబునాయుడు హామీ ఇచ్చారని, ఇచ్చిన హామీ మేరకు ప్రస్తుతం ఉచిత గ్యాస్ రీ-ఫిల్లింగ్ కార్యక్రమానికి శ్రీకారం చుట్టారని, ఇది వరకే పెన్షన్ల పథకం చేపట్టి అమలు చేస్తున్నామన్నారు. అలాగే ఇచ్చిన మరో హామీ మేరకు జనవరి నెలలో తల్లికి వందనం పేరిట విద్యార్థుల తల్లులకు 15 వేల రూపాయలు జమ చేయనున్నారన్నారు. జిడినెల్లూరు ఎమ్మెల్యే డాక్టర్ థామస్ మాట్లాడుతూ పేదల సంక్షేమం కాంక్షించే సిఎం నారా చంద్రబాబు నాయుడు సిఎంగా బాధ్యతలు స్వీకరించి మొదటి సంతకం ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ రద్దు ఫైలుపై పెట్టారన్నారు. జిల్లాలో మెగా ఇండస్ట్రియల్ పార్క్, లాజిస్టిక్ పార్క్, ఐటి ఇండస్ట్రీలు, ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్లు, ఎలక్ట్రానిక్ ఇండస్ట్రీలు, ఆటో మొబైల్ ఇండస్ట్రీలు ఏర్పాటు చేసి నిరుద్యోగ సమస్యను పరిష్కరించడానికి కృషి చేస్తున్నామన్నారు. అలాగే త్వరలో మెగా డిఎస్సీ నిర్వహించి నిరుద్యోగ ఉపాధ్యాయుల ఆశలు నెరవేర్చనున్నారన్నారు. ఽహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం కల్పించి ఇది మంచి ప్రభుత్వం అని నిరూపించుకుంటామన్నారు. చిత్తూరు జిల్లాలో సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి, విశ్వవిద్యాలయం ఏర్పాటుకు కృషి చేస్తామన్నారు. జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు సిఆర్ రాజన్, మాజీ ఎమ్మెల్సీ బిఎన్.రాజసింహులు, మాజీ మేయర్ కఠారి హేమలత, మాజీ ఎమ్మెల్యే ఎఎస్ మనోహర్, మాజీ ఎమ్మెల్యే ఆర్.గాంధీ, జడ్పీ సిఇఓ రవికుమార్‌నాయుడు, ఆర్డీఓ శ్రీనివాసులు, డిఎస్ఓ శంకరన్, గుడిపాల తహసిల్దారు చంద్రశేఖర్‌రెడ్డి, ఎంపిడిఓ శివరాజ్, కూటమి నాయకులు కోదండయ్య, అట్లూరి శ్రీనివాసులు, హేమాద్రినాయుడు, మోహన్‌రాజ్, ప్రజాప్రతినిధులు, మహిళలు పాల్గొన్నారు.

పాత కక్షలు కారణంగా యువకుడు హత్య!

హత్యకు గురైన వెంకటేశ్వర్లు కుటుంబ సభ్యులతో ఎమ్మెల్యు పాశం

చిల్లకూరు, నవంబర్ 1 ప్రభాతవార్త : చిల్లకూరు మండలంలోని కడివేడు అరుంధతి వాడలో గురువారం సాయంత్రం ఎర్రివాక వెంకటేశ్వరు (28) అదే గ్రామానికి చెందిన ముగ్గురు వ్యక్తులు కళ్ళల్లో కారం కొట్టి హత్య చేసాడు. పోలీసుల వివరాలు మేరకు అదే గ్రామానికి చెందిన పొట్టేళ్ల సుబ్రమణ్యంకి మృతి చెందిన వెంకటేష్‌లకు కొంత కాలం నుండి గొడవలు ఉన్నాయి. అయితే మృతి చెందిన వెంకటేషులు గత కొంత కాలం నుండి హైదరాబాదులో పనిచేసుకుంటూ జీవనం సాగిస్తున్నాడు. ఐదు రోజుల క్రితం కడివేడికి రావడం జరిగింది. అయితే ంరెండు రోజుల క్రితం పొట్టేళ్ల సుబ్రమణ్యంని వెంకటేష్ కొట్టాడు. దీని మనసులో పెట్టుకున్న సుబ్రమణ్యం గూరువారం ఎర్రిపాక వెంకటేశ్వర్లు మరో ముగ్గురితో కలిసి రెడ్డిపల్లి భాస్కర్ ఇంట్లో మద్యం సేవిస్తుండగా పొట్టేళ్ల సుబ్రమణ్యంతో పాటు మరో ఇద్దరు కలిసి వెంకటేష్ కంట్లో కారం చల్లి మరణాయుధాలతో వెంకటేశ్వర్లను చంపారు. ఈ హత్య జరిగిన వెంటనే గూడూరు డిఎస్పి వివి రమణ కుమార్ రూరల్ సిఐ కిషోర్ బాబు, ఎస్ఐ సురేష్ బాబులు సిబ్బందితో కలిసి సంఘటన స్థలానికి చేరుకుని అరుందతివాడలో పిక్కెట్టు నిర్వహించారు. హత్యకు కారకులైన ముగ్గురిని అదుపులోకి తీసుకుని విచారణ చేపడుతున్నారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం గూడూరు ప్రాంతీయ వైద్యశాలకు తరలించారు. క్లూస్ టీం బృందం హత్య జరిగిన ప్రదేశాలను పరిశీలించి అక్కడ దొరికిన కొన్ని ఆధారాలను ఫోరంసికి పంపించడం జరిగింది. హత్య జరిగిన విషయం తెలుసుకున్న గూడూరు ఎమ్మెల్యే పాశం సునీల్ కుమార్ కోడూరు ప్రాంతంలో మార్చురిలో ఉన్న మృతదేహాన్ని పరిశీలించి నివాళులు అర్పించారు. వారి కుటుంబాన్ని ప్రభుత్వం అన్ని విధాల ఆదుకుంటుందని తెలియజేశారు.

జాతీయ సమైక్యత కోసం పాటుపడిన...

మహోన్నత వ్యక్తి పటేల్

-ఘనంగా జెండా ఊపి ర్యాలీని ప్రారంభించిన ఎస్పీ

తిరుపతి కార్పొరేషన్, నవంబర్ 1 ప్రభాతవార్త : జాతీయ సమైక్యత కోసం పాటుపడిన మహోన్నత వ్యక్తి సర్దార్ వల్లభాయ్ పటేల్ అని జిల్లా ఎస్పి ఎల్. సుబ్బరాయుడు పేర్కొన్నారు. శుక్రవారం జాతీయ ఏక్తా దినోత్సవం సందర్భంగా తిరుపతి నగరంలో జిల్లా పోలీస్ కార్యాలయం నుంచి ఎస్వీ ఆర్ట్స్ కళాశాల వరకు జిల్లా ఎస్పి ఆధ్వర్యంలో పోలీస్ శాఖ ఆధ్వర్యంలో రన్ ఫర్ యూనిటీ ర్యాలీ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. పచ్చ జెండా ఊపి రన్ ఫర్ యూనిటీ ర్యాలీని ఎస్పి ప్రారంభించారు. ఈ ర్యాలీలో విద్యార్థులు, ఆయన కూడా స్వయంగా ర్యాలీలో పాల్గొని ఉత్సాహాన్ని నింపారు. ఈ ర్యాలీ జిల్లా పోలీస్ కార్యాలయం నుండి ఎస్వీ ఆర్ట్స్ కళాశాల వరకు నిర్వహించారు. అనంతరం జిల్లా పోలీసు ప్రధాన కార్యాలయంలో ఏర్పాటు చేసిన సర్దార్ వల్లబాయ్ పటేల్ చిత్రపటానికి పూల మాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పి సుబ్బరాయుడు మాట్లాడుతూ భారత దేశ చరిత్రలో అత్యంత ప్రముఖుల్లో సర్దార్ వల్లభాయ్ పటేల్ ఒక్కరు ఈయన 149వ జయంతిని పురస్కరించుకుని ఆయన ముందు చూపుతో భారత జాతికి చేసిన సేవలను దృఢ సంకలల్పాన్ని స్మరించుకుంటూ భారతదేశ మంతటా జాతీయ ఐక్యత దినంగా జరుపుకుంటు న్నామన్నారు. ఈ నేపథ్యంలో ఆయన జయంతిని పురస్కరించుకుని ప్రజలందరిలో దేశమంతా ఒక్కటే అనే భావనను కలిగించాలనే ముఖ్య ఉద్దేశ్యంతో భారత ప్రభుత్వం వారు రన్ ఫర్ యూనిటీ అనే గొప్ప కార్యక్రమాన్ని దేశవ్యాప్తంగా తీసుకువచ్చిందన్నారు. దేశాన్ని ఒక్క తాటి మీదకి తెచ్చి ఎన్నో మతాలు ఉన్న దేశాన్ని భారత మతం అనే ఒకే మతాన్ని తయారుచేసిన మనంతరిని భారతీయులుగా ముందుకు నడిపి ఏకీకృతం చేసి, ఒక బలమైన భారతదేశాన్ని ఆవిష్కరించిన ఉక్కుమనిషి సర్దార్ వల్లభాయ్ పటేల్ అని కొనియాడారు. అనంతరం పోలీసు అమరవీరుల సంస్మరణ వారోత్సవాల్లో భాగంగా పాఠశాలల, కళాశాలల విద్యార్థులకు రోల్ ఆఫ్ యూత్ ఇన్ ప్రివెన్షన్ ఆఫ్ సైబర్ క్రైమ్ అనే అంశంపై, పోలీసులకు పోలీసుల పిల్లలకు ఛాలెంజెస్ టు పోలీస్ ఇన్ ద ప్రజెంట్ ఎన్విరాన్మెంట్ అనే అంశంపై వ్యాచరచన పోటీలు, బృంద చర్చలు పోటీలను నిర్వహించారు. ప్రతిభ చూపి మొదటి మూడు స్థానాలలో నిలిచిన 21 మంది ప్రతిభావంతులను అభినందిస్తూ ఎస్పి ప్రోత్సాహక బహుమతులను ప్రధానం చేసి అభినందించారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పిలు వెంకట్రావు పరిపాలన, రవి మనోహరచారి శాంతి భద్రతలు, నాగభూషణ రావు నేర విభాగం, శ్రీనివాస రావు సాయుధ దళం, డిఎస్పిలు గిరిధర్, ఎస్పి, వెంకటనారాయణ తిరుపతి, ప్రసాద్ చంద్రగిరి, శ్రీలత మహిళా పోలీస్ స్టేషన్, నరసింగప్ప ఎస్సి, ఎస్టీ సెల్, చిరంజీవి ఏఆర్, సిఐలు, ఆర్ఐలు, ఎస్ఐలు, పోలీస్ సిబ్బంది, విద్యార్థులు, నగర ప్రజలు పాల్గొన్నారు.

కన్నుల పండువుగా... కేదారేశ్వర గౌరీ వ్రతం

-కడలి తరంగాల్లా కదలి వచ్చిన మహిళా భక్తులు

కేదారేశ్వర గౌరీ వ్రతం పూజలు పాల్గొన్న మహిళా భక్తులు

శ్రీకాళహస్తి,నవంబర్ 1 ప్రభాతవార్త : శ్రీకాళహస్తీశ్వరాలయంలో నిర్వహించే పవిత్రమైన కేదారిగౌరీ వ్రతానికి సంబంధించి శుక్రవారం ఆలయంలో మహిళా భక్తులు కడలి తరంగాల్లా కదలి వచ్చారు. ఎటు చూసినా శివనామ స్మరణతో పునీతమైంది. కేదారగౌరీ వ్రతానికి వచ్చిన భక్తుల పూజల నిర్వహణకు రాయలవారి మండపంలో ఏర్పాటు చేసారు. మండపంలో శ్రీ కేదారేశ్వర గౌరీ అమ్మవారిని విశేషంగా అలం కరించి, ప్రతిష్టించారు. అనంతర అర్చకులు దీప దూప నైవేద్యాలు సమర్పించిన తరువాత మహి ళల వ్రత పూజలు ప్రారంభించారు. మొదటి పూజల్లో ఆలయ ఇఓ ఎస్ ఎస్ చంద్రశేఖర్ ఆజాద్, డెప్యూటీ ఇవో ఎన్ ఆర్ కృష్ణారెడ్డి దంపతులతో పాల్గొన్నారు. గతంలో ఎన్నడూ లేని విధంగా స్పందన వచ్చింది. వచ్చిన భక్తులు ఇబ్బందులు పడకుండా ఆలయ ఇఓ ప్రత్యేంగా పర్యవేక్షించారు. ఆలయాధికారులు రాహుకేతుదోష నివారణ పూజలను గతానుభవాల దృష్ట్యా ప్రత్యామ్నాయ ఏర్పాటు చేసారు. అలాగే రాహుకేతుదోష నివారణ పూజల్లో ఉపయోగించే నాగపడగల కొతర రాకుండా చర్యలు తీసుకున్నారు. అంతేకాక శుక్రవారం కార్తీక మాసం ప్రారంభం కావటంతో మహిళా భక్తులు ఆలయంలో దీపం వెలిగించుటకు ముందుకు వచ్చారు.

20 సంవత్సరాలుగా సామూహికంగా :

ఆలయంలో సుమారు 20 సంవత్సరాల నుంచి ఈ వ్రతాన్ని సామూహిక వ్రతంగా నిర్వహిస్తున్నారు. గతంలో పట్టణానికి చెందిన మహిళలు, చట్టుపక్కల గ్రామాలకు చెందిన వారు నోమునోచుకోవటానికి ఆలయా నికి వచ్చారు. దేవేరి జ్ఞాన ప్రసూనాంబ అమ్మవారి ఆలయం ఎదుట అమ్మవారికి నైవేద్యంగా సమర్పించి పసుపు దారాల్ని కట్టుకునే వారు. కాని మహిళా భక్తుల సంఖ్య పెరగటంతో ఈ వ్రతాన్ని సామూహికంగా నిర్వహించాలని నిర్ణయం తీసుకున్నారు. శ్రీకాళహస్తీశ్వ రాలయంలో మహిళలకు సంబంధించిన ఉత్సవం 'కేదారగౌరీ వ్రతం' ఈ వ్రతానికి చుట్టుపక్కల గ్రామాల నుంచి వేలాది మందిభక్తులు వచ్చారు. దీనికి గాను అలయాధికారులు చక్కటి ఏర్పాట్లు చేసారు. వ్రతం ఉదయం 7గంటలక ప్రారంభమౌతుందని ప్రకటిం చారు. మహిళా భక్తులు ఉదయం 6గంటలకే తండోప తండాలుగా కదలి వచ్చారు. సామూహిక వ్రతంలో పాల్గొన్న మహిళా భక్తులకు అమ్మవారి ఆలయం వద్ద తట్టలను సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు. అధికారులు, సిబ్బంది మహిళా భక్తులకు ఇబ్బంది లేకుండా దర్శనం ఏర్పాటు చేసారు. కేదార గౌరీ వ్రతానికి సంబంధించి మొదటి బ్యాచ్‌లో ఆలయ ఇఓ ఎస్ ఎస్ చంద్రశేఖర్, డెప్యూటీ ఇఓ ఎన్.ఆర్.కృష్ణారెడ్డి దంపతులు హాజరయ్యారు. పూజల్ని శాస్త్రోక్తంగా పౌరోహితులు అర్థగిరి స్వామి, వేదపండితులు ప్రధానార్చకులు సంబందం గురుకుల్, కరుణాకరన్‌లు నిర్వహించారు. సాధారణంగా ఈ వ్రతానికి సంబంధించిన అంశాల్ని వేదపండితులు, ఆలయ పౌరోహితులు అర్థగిరి స్వామి చదివి వినిపించటం వ్రత నిర్వహణ విధానాన్ని వివరించారు. తరువాత ఇక్కడ ఏర్పాటు చేసిన కలశానికి పూజలను రాజేష్ గురుకుల్ నిర్వహించారు. ఏర్పాట్లను ఆలయ ఇఓ ఎస్ ఎస్ చంద్రశేఖర్ ఆజాద్ ఆదేశాలతో ఎసి కస్తూరి, ఎఇఓలు లోకేష్‌రెడ్డి, సతీష్‌మాలిక్, హేమమాలిని, టెంపుల్ ఇన్స్పెక్టర్లు హరియాదవ్, సుదర్శనం నాయుడు, నాగభూషణం,రవి తదితరులు పర్యవేక్షించారు.

ఎస్ఎన్‌జె డిస్టలరీలో సిఐడి సోదాలు

- పలు రికార్డులు స్వాధీనం

శ్రీరంగరాజపురం, నవంబర్ 1 ప్రభాతవార్త: మండల పరిధిలో నెలవాయి వద్ద చిత్తూరు-పుత్తూరు రహదారి ప్రక్కన వున్న ఎస్ఎన్‌జె షుగర్ ఫ్యాక్టరీ డిస్టలరీలో బుధవారం ఉదయం నుండి రాత్రి వరకు సిఐడి అధికారులు సోదాలు నిర్వహించారు. సిఐడి డిఎస్పీ పద్మలత ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ సోదాల్లో 15 మంది ఇన్స్పెక్టర్లు, ఎస్ఐలు, సిబ్బంది పాల్గొన్నారు. గత ప్రభుత్వ హయాంలో డిస్టలరీల్లో భారీ స్కామ్‌లు జరుగడంతో ఈ మేరకు ప్రస్తుత ప్రభుత్వం గత ప్రభుత్వ మద్యం విధానం అమలుపై రాష్ట్ర వ్యాప్తంగా డిస్టలరీల్లో గత కొంతకాలంగా విస్తృతంగా సోదాలు నిర్వహిస్తోంది. గత ప్రభుత్వంలో ఎక్సైజ్ మంత్రిగా నియోజకవర్గం నుండి ఎమ్మెల్యేగా ప్రాతినిధ్యం వహించిన నారాయణస్వామి వుండటం, ఆయన నియోజకవర్గంలోని డిస్టలరీపై సిఐడి సోదాలు నిర్వహించడంతో ఈ వార్త హాట్ టాపిక్ అయ్యింది. ఎస్ఎన్‌జె డిస్టలరీలో గత ప్రభుత్వ హయాంలో భారీ అవకతవకలు జరిగాయని స్థానికంగా ప్రజలు చర్చ ప్రారంభించారు. ఈ సందర్భంగా సిఐడి అధికారులు డిస్టలరీస్‌లోని పలు రికార్డులను స్వాధీనం చేసుకున్నారు. ఈ సిఐడి విచారణ ఎంత వరకు సాగి ఎవరిని బాధ్యులను చేస్తుందో వేచి చూడాల్సి వుంది.

కుప్పాన్ని కలవరపెడుతున్న 'గంజాయి'

- గుట్టుచప్పుడు కాకుండా సాగు .. నాటుసారా కూడా సేమ్ టుసేమ్

-పోలీసులు మరింత ఉక్కుపాదం మోపాల్సిందే

నాటుసారా స్థావరాలు ధ్వంసం చేస్తున్న దృశ్యం

కుప్పం, నవంబర్ 1 ప్రభాతవార్త : రాష్ట్రంలో చిట్టచివరి నియోజకవర్గమైన కుప్పం ప్రాంతంలో ప్రమాదకరమైన మత్తుపదార్థమైన గంజాయి కలవరపెడుతోంది. కొంతమంది వ్యక్తులు గుట్టుచప్పుడు కాకుండా గంజాయి సాగు చేస్తూ పట్టుబడడం ఇటీవలి కాలంలో తరచూ చోటు చేసుకుంటోంది. ఓ పక్క పోలీసులు దాడులు నిర్వహించి గంజాయి సాగు, విక్రయాలు చేపట్టరాదని హెచ్చరిస్తున్నా నియోజకవర్గంలో కొంతమంది అక్రమార్కులు ఇవేం పట్టించుకోకుండా యధేచ్ఛగా గంజాయి సాగు చేస్తున్నట్లు తెలుస్తోంది. నియోజకవర్గంలో గత నెలలోనే దాదాపు 87 కిలోల గంజాయి పోలీసు అధికారులకు పట్టుబడింది. ప్రధానంగా దట్టమైన అటవీ ప్రాంతం కలిగిన రామకుప్పం, కుప్పం గ్రామీణ, కుప్పం మున్సిపల్ ,శాంతిపురం మండలాల్లో ఇటీవలి కాలంలో గంజాయి సాగు చేస్తున్న వ్యక్తులు గంజాయితో సహా పోలీసులకు పట్టుబడ్డారు. గత ఆది,సోమవారాల్లోనే ఏకంగా 20 కిలోల గంజాయి పోలీసులకు పట్టుబడింది. ఇలా తరచూ పోలీసులకు గంజాయి సాగుచేస్తున్న వ్యాపారులు, విక్రేతలు పట్టుబడడం ప్రజలను కొంత భయాందోళనకు గురిచేస్తోంది. కుప్పం ప్రాంతంలో ఇటీవలి కాలంలో గంజాయి మత్తులో యువత గొడవలు పడడం, ప్రజలను భయభ్రాంతులకు గురిచేసిన సంఘటనలు సైత ం ఉన్నాయి. కాగా గతంలో వైజాగ్ నుంచి కుప్పం మీదుగా తమిళనాడుకు గ ంజాయి అక్రమ రవాణా అవుతుండగా అప్పట్లో సెబ్ పోలీసు అధికారులు భారీగా గంజాయి స్వాధీనం చేసుకున్నారు. కుప్పం ప్రాంతంలోనే ప్రస్తుతం గంజాయి సాగుచేసే అక్రమార్కులు పట్టుబడుతున్నారు.

నాటుసారా కూడా సేమ్ టు సేమ్ :

కర్ణాటక, తమిళనాడు సరిహద్దుల్లో ఉన్న కుప్పం ప్రాంతంలో నాటుసారా తయారీ సైతం కొనసాగుతోంది. రామకుప్పం, కుప్పం మండలాల్లో సారా తయారీదారులు అక్రమంగా అటవీ ప్రాంతాల్లో సారాను తయారుచేస్తున్నారు. ఇటీవలి కాలంలో డిఎస్పీ పార్థసారథి ఆదేశాలతో కుప్పం అర్బన్ సిఐ జిటి నాయుడు కుప్పం మండలంలోని అటవీ ప్రాంతాల్లో నాటుసారా స్థావరాలపై దాడులు నిర్వహించి 6వేల లీటర్ల నాటుసారాను ధ్వంసం చేశారు. అటు రామకుప్పం మండలంలోను రూరల్ సిఐ మల్లేష్ యాదవ్ నాటుసారా స్థావరాలపై దాడులు చేస్తున్నారు. అయితే కూడా నాటుసారాను కొంతమంది గుట్టుచప్పుడు కాకుండా తయారు చేస్తూ పట్టుబడుతున్నారు. కుప్పం ప్రాంతంలో ఓ దశలో నాటుసారా కుటీర పరిశ్రమగా సైతం మారి ఉండేది. అయితే రానురాను నాటుసారా తయారీ కొంతమేర తగ్గినా నేటికీ దాన్ని కొనసాగిస్తున్నారు.ఏది ఏమైనా సిఎం చంద్రబాబునాయుడు ప్రాతినిధ్యం వహిస్తున్న కుప్పం నియోజకవర్గంలో గంజాయిసాగు, నాటుసారా తయారీ, విక్రయాలపై పోలీసులు మరింత ఉక్కుపాదం మోపాల్సిన అవసరం ఉందని ప్రజలు పేర్కొంటున్నారు.

ఆ రోడ్లుపై ప్రయాణం... ప్రాణాలకు అపాయం



సత్యవేడు, నవంబరు 1 ప్రభాతవార్త: రాష్ట్ర ప్రభుత్వం భారీ లక్ష్యం దిశగా రోడ్ల బాగోగులపై దృష్టి పెట్టింది. అయితే క్షేత్ర స్థాయిలో నెలకొన్న సమస్యల మూలంగా ప్రభుత్వ లక్ష్యసాధనకు ఇబ్బందులు తప్పవని పలువురు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రధానంగా కొన్ని మండలాల్లో కీలకమైన ఏఈ పోస్టులు భర్తీ కాకపోవడంతో ఎక్కడి ప్రతిపాదనలు అక్కడే చిన్న గుంతలు భారీ మడుగులు అనే విదంగా తయారైందని ప్రజలు వాపోతున్నారు. గత మూడేళ్ళకుపైగా నియోజకవర్గ పరిధిలో పలు రోడ్లు దెబ్బతిన్న వాటి మీద కనీసం గులక మన్ను వేసే దిక్కు కూడా లేకపోయింది. దాంతో పలు రోడ్లు ధ్వంసం అయ్యాయి. ఈ కారణంగా ప్రయాణం నేటికీ నరకాన్ని తలపిస్తోందని ప్రజలు వాపోతున్నారు. వర్షాలు పడితే రోడ్ల మీదే నీరు నిలిచిపోతుంది. దాంతో నీరు ఉన్న విషయం తెలియక వాహనాలు నడిపి ప్రమాదాలకు గురవుతున్నారు. ముఖ్యంగా సత్యవేడు నియోజకవర్గ పరిధిలో రోడ్లు భవనాలశాఖ(ఆర్‌అండ్‌బీ) సెక్షన్లకు ఏఈ పోస్టులు భర్తీ కావడం లేదు. ఈ కారణంగా కనీసం దెబ్బతిన్న రోడ్ల విషయాలను అధికారుల దృష్టికి తీసుకెళ్లాలన్నా సమస్యలు తప్పడం లేదని ప్రజలు వాపోతున్నారు. సత్యవేడు నియోజకవర్గ పరిధిలోని పిచ్చాటూరు, సత్యవేడు ఏఈల పోస్టులు ఖాళీగా ఉన్నాయి. ఈ పరిధిలో సమస్యలు ఏమైనా ఉంటే పుత్తూరు ప్రాంతంలో ఉన్న ఏఈ స్పందించాల్సి ఉంది. ప్రధానంగా సత్యవేడు-ఊత్తుకోట, సత్యవేడు-కవరపేట, వెంకటరాజుల కండ్రిగ-టీపీ కోట, జడరి-అల్లపగుంట రోడ్డు మార్గాలు పూర్తిగా కకావికంగా మారిపోయాయి. ప్రతిరోజు ఈ రోడ్ల మీద ప్రయాణించే ప్రయాణికులు ఇటు ప్రభుత్వాన్ని, అటు అధికార యంత్రాంగాన్ని తిట్టిపోస్తున్నారు. పై మార్గాల్లో ద్విచక్రవాహన దారులు తరచూ ప్రమాదాలు గురవుతున్నారు. గత మూడు మాసాల్లో సుమారు 8 మంది మృత్యువాత పడ్డాడు. పడ్డారు పడితే పరలోకమే లేదా జస్ట్‌మిస్‌అనే విధంగా అనేక మంది క్షతగాత్రులు ఇబ్బందులు పడుతున్నారు. ఇక ఏఈ పోస్టులు భర్తీలు కాకపోవడంతో సమస్యలు ఎక్కువే రోడ్లను ఆక్రమించి కొందరు భవనాలు నిర్మించుకుంటే, చిన్న చిన్న దుకాణాల పేరుతో రోడ్డు మీదే వ్యాపారాలు సాగిస్తూ వస్తున్నారు. నియోజకవర్గ కేంద్రమైన సత్యవేడులో రోడ్ల ఆక్రమణ పరిస్థితిపై పట్టించుకునే దిక్కేలేదు. ఈ కారణంగా ట్రాఫిక్ సమస్య కూడా జటిలంగా తయారై వాహనాలు నడపడం వాహన చోదకులకు ఇబ్బందిగా మారిపోయింది. తమిళనాడుకు సరిహద్దు, శ్రీసిటీ, ఇతర ప్రాంతాల నుంచి వాహనాల తాకిడి ఎక్కువైంది. ఉదయం,సాయంత్రం వేళల్లో తరచూ సత్యవేడు రోడ్లలో ట్రాఫిక్ చిక్కులు నెలకొన్నా పట్టించుకునే దిక్కు లేదు. శ్రీసిటీకి సత్యవేడు, వరదయ్యపాళెం మండలాల నఉంచి ముఖ ద్వారంగా ఉన్న వీకేఆర్‌వై కాలనీ-శ్రీసిటీ చెరివి రోడ్డు బలోపేతం, విస్తరణ పనులు పదేళ్లుగా ఎక్కడ పడిన గొంగలి అక్కడే అన్న విధంగా తయారైంది. ఈ రోడ్డు పూర్తి స్థాయిలో విస్తరించాలని పలుమార్లు అధికారులు దృష్టికి తీసుకెళ్లిన ప్రయోజనం లేదని ఇటు కార్మికులు, అటుపై రెండఉ మండలాల స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. అదే విధంగా పిచ్చాటూరులో రోడ్ల దుస్థితి ఎక్కువగా ఉంది. కింది స్థాయి ఉద్యోగులే అక్కడ అన్ని చూసుకోవాల్సిన పరిస్థితులు ఏర్పడ్డాయి. సత్యవేడు, పిచ్చాటూరు మండలాల ఆర్‌అండ్‌బీ ఏఈల పోస్టులు ఖాళీగా ఉండడంతో గతంలో రోడ్ల అభివృద్ధికి, ఇతర విస్తరణ, మరమ్మతులు, ఇతర రోడ్లను బదిలీ చేసుకునే ప్రతిపాదనలు ఎక్కడికక్కడే ఆగిపోవడంతో సత్యవేడు, నాగలాపురం, పిచ్చ

కలెక్టర్ కార్యాలయానికి కంప్యూటర్ ఆపరేటర్ సరెండర్

– కుప్పం ఆర్డీఓ శ్రీనివాసులు రాజు – ప్రజలనుంచి తీవ్రంగా ఫిర్యాదులు వచ్చిన వైనం !!

కుప్పం, నవంబర్ 1 ప్రభాతవార్త : కుప్పం తహశీల్దార్ కార్యాలయంలో ఔట్ సోర్సింగ్ విధానంలో కంప్యూటర్ ఆపరేటర్‌గా పనిచేస్తున్న దాము అనే వ్యక్తిని కలెక్టర్ కార్యాలయానికి సరెండర్ చేసినట్లు కుప్పం రెవెన్యూ డివిజన్ అధికారి శ్రీనివాసులురాజు పేర్కొన్నారు. అతని పనితీరుతో పాటు అతనిపై ప్రజలనుంచి భారీగా ఫిర్యాదులు అందాయని ఈ అంశంగా విచారించి అతన్ని కలెక్టర్ కార్యాలయానికి సరెండర్ చేశామని 'ప్రభాతవార్త'కు తెలిపారు. ఈ నేపథ్యంలో దామును కుప్పం తహశీల్దార్ కార్యాలయంలో బాధ్యతల నుంచి తప్పించి కలెక్టరేట్‌కు సరెండర్ చేశారు.

అట్టహాసంగా దీపం పథకం ప్రారంభం

కుప్పంరూరల్, నవంబర్ 1 ప్రభాతవార్త : మున్సిపల్ పరిధి ఐదో వార్డు తంబిగానిపల్లిలో శుక్రవారం దీపం పథకం – 2 కార్యక్రమాన్ని ఎపిఎస్ఆర్టీసీ వైస్ ఛైర్మన్ పిఎస్ మునిరత్నం అట్టహాసంగా ప్రారంభించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికలకు ముందు ప్రజలకు ఇచ్చిన హామీలైన సూపర్ సిక్స్ పథకంలో భాగంగా దీపావళి కానుకగా మహిళలకు ఏటా మూడు ఉచిత సిలిండర్లను రాష్ట్ర ప్రభుత్వం అందిస్తోందన్నారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ గౌనివారి శ్రీనివాసులు, రాష్ట్ర నేతలు డా॥ సురేష్‌బాబు, డా॥ వెంకటేష్, మున్సిపల్ టిడిపి అధ్యక్షుడు రాజ్‌కుమార్, నేతలు సాంబశివం, చౌడప్ప, ఆర్ముగం, జనసేన నరేష్, శ్వేతదీప గ్యాస్ ఏజెన్సీస్ అధినేత అజిత్ ఆనంద్, కౌన్సిలర్లు జిమ్‌దాము, సెల్వరాజ్, సురేష్, జాకీర్, సోము,వేలు,ఎంఆర్ సురేష్, మహిళా నేతలు అనసూయ, శారదమ్మ, తిరుమగళ్, కమీషనర్ శ్రీనివాసరావు, ఆర్డీఓ శ్రీనివాసులు రాజు, తహశీల్దార్ చిట్టిబాబు, స్థానిక నేతలు పాల్గొన్నారు.

కారుముట్ల గ్రామంలో పౌరహక్కుల దినోత్సవం

శాంతిపురం, నవంబర్ 1 ప్రభాతవార్త : మండలంలోని కారుముట్ల గ్రామంలో శుక్రవారం పౌర హక్కుల దినోత్సవాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా గ్రామస్తులు మాట్లాడుతూ గ్రామంలో సిసి రోడ్లు, తాగునీటి వసతి, వీధి దీపాలు, స్మశాన వాటికకు రోడ్డు వసతి సమకూర్చాలని అధికారులను కోరారు. ఎంపిడిఓ పిఆర్‌కుమార్ మాట్లాడుతూ గ్రామాల్లో దళితుల సమస్యల పరిష్కారం కోసం పౌర హక్కుల దినోత్సవం జరుపుతున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో డిటి కౌలేష్, కార్యదర్శి, విఆర్వోలు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

కార్యకర్తలకు అండగా నిలిచేది తెదేపానే

కుప్పంరూరల్, నవంబర్ 1 ప్రభాతవార్త : కార్యకర్తలకు అండగా నిలిచేది తెలుగుదేశం పార్టీయేనని మండల టిడిపి అధ్యక్షుడు మల్లానూరు ప్రేమ్‌కుమార్ పేర్కొన్నారు. శుక్రవారం తమిళనాడు సరిహద్దుల్లోని బిక్కిలిగట్టు గ్రామంలో తెదేపా సభ్యత్వ నమోదును ఆయన ప్రారంభించి ప్రసంగించారు. కార్యక్రమంలో సర్పంచ్ రోహిత్ రవి, నేతలు వల్లెప్ప, గోవిందస్వామి, చంద్రశేఖర్, నాగార్జున, సంతానం, అన్నాదొరై, యువత మహేష్, రాజ్‌కుమార్, వెంకటేష్, శివ, సుబ్రమణి పాల్గొన్నారు

ప్రమాదవశాత్తు వ్యక్తి మృతి!

బంగారుపాళ్యం, నవంబర్ 1 ప్రభాతవార్త: మండల కేంద్రం బంగారుపాళ్యం శాంతి నగర్ నందు గురువారం ప్రమాదవశాత్తు ఓ వ్యక్తి మృతి చెందాడు. శాంతినగర్ నందు నూతనంగా నిర్మిస్తున్న గృహ నిర్మాణానికి విద్యుత్ పనులు చేస్తున్న జానకిరామయ్య(48) ప్రమాదానికి లోనయ్యాడు. ఐదు అడుగుల ఎత్తులో పని చేస్తూ ప్రమాదవశాత్తు కింద పడ్డాడు. దీంతో గాయపడిన జానకిరామయ్యను వెంటనే చికిత్స నిమిత్తం బంగారుపాళ్యం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు తెలిపారు. ఎఎస్ఐ మల్లప్ప కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

వైకాపా నేతలను పరామర్శించిన ఎమ్మెల్సీ భరత్

కుప్పం /రామకుప్పం, నవంబర్ 1 ప్రభాతవార్త : ఎమ్మెల్సీ, కుప్పం వైకాపా ఇన్‌చార్జ్ భరత్ శుక్రవారం కుప్పం,రామకుప్పం మండలాల్లో పర్యటించారు. కుప్పం మున్సిపల్ కౌన్సిలర్ మునిరాజు తండ్రి ఇటీవల మృతి చెందారు. దీంతో ఆయన మునిరాజు కుటుంబాన్ని పరామర్శించారు. శాంతిపురం మండలం మొరసనపల్లిలో ఎంపిటిసి ఆర్ముగం కుటుంబాన్ని పరామర్శించారు. ఇటీవల ఎంపిటిసి భార్య మృతి చెందింది. అలాగే అనారోగ్యంతో బాధపడుతున్న రామకుప్పం మండల కన్వీనర్ బాబురెడ్డిని పరామర్శించారు. అలాగే మండల కో కన్వీనర్ చంద్రారెడ్డి కుటుంబాన్ని పరామర్శించారు. కార్యక్రమాల్లో స్థానిక నేతలు పాల్గొన్నారు.

లబ్ధిదారుడికి దీపం పథకం అందించడం లక్ష్యం : ఎమ్మెల్యే

పలమనేరు,నవంబర్ 1 ప్రభాతవార్త: ప్రతి లబ్ధిదారుడికి దీపం పథకం అందించడమే లక్ష్యమని ఎమ్మెల్యే అమరనాథరెడ్డి తెలిపారు. పట్టణంలోని గంటావూరులో శుక్రవారందీపం-2 పథకాన్నిఆయనప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం సూపర్-6లో భాగంగా పేదలకు ప్రతి సంక్షేమ పథకం అందించడం లక్ష్యంగా పని చేస్తుందన్నారు. తమ ప్రభుత్వాన్ని ఇప్పటికే సంక్షేమ పథకాలతో పాటు అభివృద్ధి దిశగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ముందుకు తీసుకువెళుతున్నార న్నారు. పలమనేరు నియోజకర్గంలో రూ.16.70కోట్లతో దీపం పథకం అందిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ ఈశ్వరనాథన్, మున్సిపల్ కమీషనర్ రమణా రెడ్డి, బాలాజీ సూపర్ బజార్ అధ్యక్షులు ఆర్‌వి బాలాజీ, మున్సిపల్ వైస్ చైర్మన్ కిరణ్, టిడిపి, జనసేన నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

కిటకిటలాడిన శైవాలయాలు

చౌడేపల్లి, నవంబర్ 1 ప్రభాతవార్త : దీపావళి సందర్భంగా మండలంలోని శైవాలయాలన్నీ భక్తులతో నిండిపోయాయి. లద్దిగం జలకంఠేశ్వరాలయం, పుదిపట్ల పంచలింగాల ఆలయం, గోసలకురపల్లి శరభరాయస్వామి ఆలయంతో పాటు స్థానిక మృత్యుంజ యేశ్వరాలయానికి భక్తుల పోటు అధికమైంది. కేదారీ గౌరీ నోములతోపాటు అమావాస్య నోములు నోచుకొనే భక్తులు ఉదయం నుంచి ఆలయానికి చేరుకొన్నారు. ఆలయ ప్రధానార్చకుడు రాజశేఖర్ దీక్షితులు, కుమారస్వామి, మహేష్‌స్వామి, సుబ్బుస్వాములు వ్రత మహత్యం తెలిపి విశేష పూజలు నిర్వహించారు.

జిల్లాను దాటి రోగికి ఫించనందించిన అధికారులు

చౌడేపల్లి, నవంబర్ 1 ప్రభాతవార్త : అనారోగ్యంతో బాధపడుతున్న రోగికి జిల్లాను దాటి ఎన్టీఆర్ భరోసా ఫించన్ను సచివాలయ అధికారులందించారు. మండలం లోని ఆమినిగుంట పంచాయతీ నూనెముద్దనపల్లి నరసింహులు తిరుపతి జిల్లా తిరుపతిలోని స్విమ్స్ ఆసుపత్రిలో అనారోగ్యంతో బాధపడుతున్నాడు. ఈక్రమంలో అతని ఫించన్ను ఆమినిగుంట సచివాలయ సిబ్బంది గోవర్ధన్, గణేష్‌లు ఆసుపత్రికి వెళ్ళి అందించారు. కష్టకాలంలో ఫించనందిస్తున్న ఆదుకొన్న వారిని ప్రశంసించారు.

దేశం నాయకులచే దీపం పథకం ప్రారంభం

పుంగనూరు,నవంబరు1 ప్రభాతవార్త : తెలుగుదేశం ప్రభుత్వం ప్రవేశపెట్టిన దీపం పథకాన్ని పార్టీనాయకులు శుక్రవారం పట్టణంలో ప్రారంభించారు. సివిరెడ్డి అధ్వర్యంలో జరిగిన ఈకార్యక్రమంలో లబ్ధిదారులకు గ్యాస్ సిలెండర్లను అందచేశారు. పార్టీ నాయకులు పోలీస్‌గిరి, శ్రీకాంత్, సయ్యద్ సుహేల్‌లతో పాటూ పార్టీనాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

షికారీలపై మరోసారి దాడి...

వైకాపా నాయకులదే రాజ్యం!

పుంగనూరు,నవంబరు 1 ప్రభాతవార్త : మండలంలోని ఈడిగపల్లి వద్ద ఉన్న షికారిపాల్యెంలో పేదలైన గిరిజనులపై పెత్తందార్లదాడి సాగుతూనే ఉంది. గిరిజనుల భూములను స్వాధీనం చేసుకుని దారులు కూడా ఇవ్వకుండా దౌర్జన్యం చేస్తున్న విషయంపై ఈనెల 4న సర్వే జరగాల్సి ఉండగా, శుక్రవారం తమ భూములలో సర్వేకోసం చెత్తాచెదారాన్ని తొలగిస్తున్న షికారీలపై మరోసారి దాడి జరిగింది. ఈనెల 4న సర్వే జరగాల్సి ఉండగా, ముందస్తుగానే ఆక్రమణదారులు శుక్రవారం షికారీలపై దౌర్జన్యానికి దిగారు.

ఘనంగా మంగళగౌరీవ్రతం

పుంగనూరు,నవంబరు 1 ప్రభాతవార్త : దీపావళి సందర్భంగా పట్టణంలోని శివాలయాలలో శుక్రవారం ఘనంగా మంగళగౌరీ, కేదారేశ్వర వ్రతాన్ని ప్రజలు నిర్వహించుకున్నారు. కోనేటి వద్ద వెలసిన శ్రీఅన్నపూర్ణాంబ సమేత శ్రీకాశీవిశ్వేశ్వర స్వామివారి ఆలయం ఆవరణలో పెద్దఎత్తున భక్తులు మంగళగౌరీ వ్రతంలో పాల్గొన్నారు.

ఘనంగా రాష్ట్రావతరణ దినోత్సవం వేడుకలు

కుప్పం, నవంబర్ 1 ప్రభాతవార్త : రాష్ట్రావతరణ దినోత్సవాన్ని శుక్రవారం కుప్పంలో ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా పట్టణంలోని అమరజీవి పొట్టి శ్రీరాములు విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం నేత ఆర్. శ్రీనివాసులు, కౌన్సిలర్లు జిమ్‌దాము, సోమశేఖర్, సెల్వరాజ్, జాకీర్, ఎంఆర్ సురేష్, తెదేపా నేతలు ఆర్ఆర్ రవి, మంజు, మాజీ

చిత్తూరు డివిజన్

చిత్తూరు, గంగాధరనెల్లూరు, పూతలపట్టు, పలమనేరు, కుప్పం

దీపం పథకం ప్రారంభించిన చల్లా

రొంపిచర్ల, నవంబర్ 1 ప్రభాతవార్త : ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న దీపం పథకంను రొంపిచర్లలో ప్రారంభించిన పుంగనూరు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్చార్జి చల్లా రామచంద్రారెడ్డి మాట్లాడుతూ ఎన్నికల ప్రచారంలో భాగంగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఇచ్చినంటువంటి సంవత్సరానికి మూడు ఉచిత సిలిండర్ల పంపిణీ పథకంను అమలు చేసినటువంటి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకి కృతజ్ఞతులు తెలిపారు. ఎంఆర్ఓ కిరణ్, ఎంపిడిఓ మధు సూధన్ రెడ్డి, సర్పంచ్ ఇబ్రహీం ఖాన్, మండల అధ్యక్షులు ఉయ్యాల రమణా, నాయకులు ఇమ్రాన్, రవికుమార్ నాయుడు, తులసి, అమర్నాథ్ రెడ్డి, శేషాద్రి నాయుడు, ఓబులేసు రెడ్డి, రఫీ, కార్యకర్తలు పాల్గొన్నారు.

నిరాశ్రయులకు ఎన్టీఆర్ భరోసా పెన్షన్ అందజేత

చిత్తూరురూరల్, నవంబరు 1 ప్రభాతవార్త: చిత్తూరు పట్టణంలో మెప్మా, నగరపాలక సంస్థ సహకారంతో సపోర్టు సంస్థ నిర్వహిస్తున్న నిరాశ్రయుల వసతి గృహంలోని వృద్ధులకు ఎన్టీఆర్ భరోసా పెన్షన్లను సచివాలయ సెక్రటేరియట్‌తో కలసి అందజేసినట్లు సంస్థ నిర్వాహకుడు జోసఫ్ రాజు తెలిపారు.

వల్లభాయ్ పటేల్ జయంతి వేడుకలు

చిత్తూరురూరల్, నవంబరు 1 ప్రభాతవార్త: చిత్తూరుపట్టణం, గిరింపేటలోని నెహ్రూ యువకేంద్ర సమావేశ మందిరంలో ఉక్కుమనిషి సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతి వేడుకలను జిల్లా యువజన అధికారి ప్రదీప్ కుమార్ నిర్వహించారు. అనంతరం జాతీయ యువకార్యకర్తలు, యువతీ యువకులచే జాతీయ ఐక్యత ప్రతిజ్ఞ చేయించారు. నెహ్రూ యువకేంద్ర ప్రాంతీయ గణాంకాధికారి ఎంసి బాబురెడ్డి, సోషల్ వర్కర్ మేఘనాదం, బాలాజీ, అడ్వకేట్ విజయ్‌కుమార్, జ్యోతి, కార్యకర్తలు, యువతీయువకులు పాల్గొన్నారు.

దీపావళి సంబరాలలో ఉరకలేసిన గిత్తలు

వెదురుకుప్పం, నవంబర్ 1 ప్రభాతవార్త : మండలంలోని పచ్చికాపల్లం పంచాయతీ పరిధిలోని కొణంగి పల్లె దీపావళి పండుగ పురస్కరించుకుని గురువారం పశువుల పందెల పోటీలను నిర్వహించారు. అల్లె వద్ద గిత్తలను పోటీలకు వదలడంతో యువకులు ఉత్సహంగా బరిలోకిదిగి చెక్కపట్టీల కోసం కుస్తీఎ డ్డారు. దీపావళి పండుగను పురస్కరించుకుని గిత్తల కుస్తీ పందెలను గ్రామస్తులు నిర్వహించారు. చుట్టప్రక్కాల మండలాలు నుంచి పెద్ద సంఖ్యలో పోటీల్ను తిలకించడంకు జనం రావడంతో పల్లె జనసంద్రంగా మారింది.

కాణిపాకంలో భారీగా వాహన పూజలు

కాణిపాకం, నవంబర్ 1 ప్రభాతవార్త: దీపావళి పండుగ పర్వదినం సందర్భంగా శుక్రవారం కాణిపాకం దేవస్థానంలో వాహనపూజలు భారీగా జరిగాయి. ఈమేరకు నూతన వాహనాలను కొనుగోలు చేసిన వ్యక్తులు ఆవాహనాలను మొట్టమొదటగా విఘ్ననాయకుడైన గణనాధుని చెంత పూజలు నిర్వహించుకుంటే అంతా మంచి జరుగుతుందని భక్తులు విశ్వాసంతో పూజలు నిర్వహిస్తుంటారు. అలాగే విజయదశమి సందర్భంగా దేవస్థానం పూజా మండపంలో భక్తులు పెద్దఎత్తున తమ వాహనాలను తీసుకువచ్చి కాణిపాకంలో పూజలు నిర్వహిస్తుంటారు. అలాగే దీపావళి సందర్భంగా కూడా తమ వాహనాలను పెద్దఎత్తున కాణిపాకం తీసుకువచ్చి భక్తులు పూజలు నిర్వహించుకున్నారు.

తవణంపల్లెలో భక్తి శ్రద్ధలతో శ్రీమంగళగౌరీదేవి వ్రతం

తవణంపల్లె, నవంబర్ 1 ప్రభాతవార్త: దీపావళి పండుగను పురస్కరించుకుని శుక్రవారం శ్రీమంగళగౌరీదేవి వ్రతంను మహిళలు సంప్రదాయబద్ధంగా అత్యంత భక్తి శ్రద్ధలతో ఘనంగా జరుపుకున్నారు. వ్రతం నిర్వహించే మహిళలతో ఆలయాలు కిటకిటలాడాయి.

నిత్యాన్నదాన పథకానికి లక్ష విరాళం

కాణిపాకం, నవంబర్ 1 ప్రభాతవార్త: కాణిపాకం శ్రీవరసిద్ధి వినాయకస్వామివారి దేవస్థానంలో అమలవుతున్న శాశ్వత నిత్యాన్నదాన పథకానికి ఓ భక్తుడు శుక్రవారం లక్ష రూపాయలను విరాళంగా అందజేశారు. ఈమేరకు తిరుపతికి చెందిన మనోహర అనే భక్తుడు శాశ్వత నిత్యాన్నదాన పథకంకు 1,00,116 రూపాయలను విరాళంగా అందజేశారు. దాతలు విరాళ మొత్తాన్ని కుటుంబ సభ్యులతో కలసి ఆలయ సూపరెండెంట్ కోదండపాణి, సీఎఫ్ఓ నాగేశ్వరరావులకు అందజేశారు.

గూడూరు డివిజన్

గూడూరు, సూళ్లూరుపేట, వెంకటగిరి నియోజకవర్గాలు

అమరజీవికి ఘన నివాళి

సూళ్లూరుపేట, నవంబర్ 1 ప్రభాతవార్త : ఉమ్మడి ఆంధ్ర రాష్ట్ర అవతరణకు ఆమరణ నిరాహార దీక్ష చేసి అశువులుబాసిన అమరజీవి పొట్టిశ్రీరాములుకు శుక్రవారం స్థానిక ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో ఘన నివాళి అర్పించారు. కచ్చేరివీధిలోని ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి రాష్ట్ర అవతరణ కోసం చేసిన త్యాగాన్ని గుర్తు చేసుకున్నారు. ఈ సందర్భంగా పొట్టిశ్రీరాములుకు ఎమ్మెల్యే నెలవల విజయశ్రీ నివాళి అర్పించి రాష్ట్ర అవతరణకు ఆయన చేసిన త్యాగం గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో టిడిపి నేతలు సుధాకర్‌రెడ్డి, ఆకుతోట రమేష్, ఎజి కిషోర్, అలవల శ్రీనివాసులు, ఆర్యవైశ్య సంఘం నాయకులు దుర్గి రమేష్, కాకి శ్రీరామమూర్తి, అయితా శ్రీధర్, పైడిమర్రి కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

శ్రీచెంగాళమ్మ సన్నిధిలో వేమిరెడ్డి దంపతులు

సూళ్లూరుపేట, నవంబర్ 1 ప్రభాతవార్త : సూళ్లూరుపేటలోని శ్రీచెంగాళమాత పరమేశ్వరిదేవిని గురువారం నెల్లూరు పార్లమెంటు సభ్యులు, కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, ప్రశాంతిరెడ్డి దంపతులు దర్శించుకున్నారు. దేవస్థానానికి వచ్చిన వీరికి స్థానిక ఎమ్మెల్యే నెలవల విజయశ్రీ స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో టిడిపి నేతలు ఆకుతోట రమేష్, ఎజి కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

పథకాలు అమలు చంద్రబాబుకే సాధ్యం : ఎమ్మెల్యే విజయశ్రీ

సూళ్లూరుపేట, నవంబర్ 1 ప్రభాతవార్త : రాష్ట్రంలో ఎన్డీఏ ప్రభుత్వం నేతృత్వంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఎన్నికల్లో ఇచ్చిన హామీల మేరకు సంక్షేమ ఫలాలను ప్రజలకు అందజేస్తున్నారని సూళ్లూరుపేట ఎమ్మెల్యే నెలవల విజయశ్రీ అన్నారు. శుక్రవారం పట్టణంలోని బాపూజీవీధిలో ఎన్టీఆర్ భరోసా పెన్షన్లను ఆమె అందజేశారు. చంద్రబాబు నాయుడు ఎన్నికల్లో ఇచ్చిన సూపర్ సిక్స్ హామీలలో భాగంగా శ్రీకాకుళం జిల్లాలో ఉచిత గ్యాస్ సిలిండర్లు అందజేసే పథకాన్ని ప్రారంభించారని తెలిపారు. అంతకుముందుగానే పెన్షన్లు రూ.4 వేలకు పెంచడం చేశారని, అలాగే సూపర్‌సిక్స్‌లోని హామీలన్నీ అంచలంచెలుగా అమలు చేసేందుకు ప్రణాళికలు రూపొందిస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నేతలు తిరుమూరు సుధాకర్‌రెడ్డి, ఆకుతోట రమేష్, ఎజి కిషోర్, అలవల శ్రీనివాసులు, సేట్ సురేష్, రాజసులోచనమ్మ, బండారు అంజి, శ్రీధర్, ఆలీ, వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

ఇచ్చిన హామీలు నెరవేర్చుతున్న సీఎం

డక్కిలి,నవంబరు1 ప్రభాతవార్త; అసెంబ్లీ ఎన్నికల్లో ఇచ్చిన హామీలను సీఎం చంద్రబాబునాయుడు నెరవేర్చుతున్నట్లు డక్కిలి మాజీ జెట్పీటీసీ సభ్యుడు ఏలేశ్వరం రామచంద్రయ్య నాయుడు. డక్కిలి మండల టీడీపీ అధ్యక్షుడు పోలంరెడ్డి కోటేశ్వరరెడ్డిలు తెలిపారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో శుక్రవారం మహిళలకు అధికారులతో కలిసి ఉచిత గ్యాస్ సిలిండర్లను పంపిణీ చేశారు. తహశీల్దారు ఎం.శ్రీనివాసులు మాట్లాడుతూ ప్రభుత్వం ఉచిత గ్యాస్ సిలిండర్లు ఇవ్వడం మహిళలకు వరం అన్నారు. ఎంపీడీవో గుణశేఖర్‌రెడ్డి మాట్లాడుతూ మహిళలు నగదు చెల్లించి గ్యాస్ సిలిండరు తీసుకున్న 48 గంటల్లో ఆసొమ్ము బ్యాంకు అకౌంట్‌లలో జమ అవుతుందని చెప్పారు. ఈకార్యక్రమంలో ఎంఈవోలు కిల్లావెంకటేశ్వర్లు, జగదీషబాబు, వెలుగు ఏపీఎం జమునారాణి, టీడీపీ నాయకులు, మహిళలు పాల్గొన్నారు.

ముమ్మరంగా గ్రామాల్లో అభివృద్ధి పనులు

చిల్లకూరు, నవంబర్ 1 ప్రభాతవార్త : గూడూరు ఎమ్మెల్యే పాశం సునీల్ కుమార్, ప్రముఖ పారిశ్రామికవేత్త తానంకి నానాజీల సహకారంతో రాష్ట్ర మహిళా కార్యదర్శి గుండాల లీలావతి శుక్రవారం 10 లక్షల రూపాయిలతో సిమెంట్ రోడ్డును ప్రారంభించారు. అదే విధంగా మండలంలో అన్ని పంచాయితీల్లో సిసి రోడ్లకు త్రాగునీటి కోసం రెండు కోట్ల రూపాయిలు నిధులు మంజూరు కావడం జరిగింది. ఈ కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకులు పారిచర్ల రాఘవులు, కిరవాణి అలియాస్ చిట్టేడు శ్రీనివాసులు పాల్గొన్నారు.

దోచుకో.. దాచుకో.. తెలుగు తమ్ముళ్ల తీరిది

– వైసీపీ నాయకుల ఆరోపణ

కోట, నవంబర్ 1 ప్రభాతవార్త

పేద ప్రజలకు ఉచితంగా ఇసుక ఇస్తామని ప్రభుత్వం ప్రకటించినా ఉచిత ఇసుక ముసుగులో తెలుగుదేశం పార్టీ నాయకులు గ్రామగ్రామాన నదుల్లో ఇసుకను దోచుకుంటున్నారని మండల వైసీపీ కన్వీనర్ పలగాటి సంపత్‌కుమార్‌రెడ్డి, సిద్ధవరం సొసైటీ మాజీ ఛైర్మన్ పాదర్తి రాధాకృష్ణారెడ్డి, గూడూరు నియోజక వర్గం యువత వైసీపీ అధ్యక్షులు చిల్లకూరు సాయిప్రసాద్‌రెడ్డి, నేదురుమల్లి హరిశ్చంద్రారెడ్డిలు ఆరోపించారు. వారు శుక్రవారం కోటలో విలేఖరులతో మాట్లాడుతూ పేద ప్రజలకు ఉపాధి హామీ పథకంలో పనులు కల్పించాలని అధికారులను అడిగినందుకు ఉప్పల ప్రసాద్‌గౌడ్‌పై పోలీసులు అక్రమ కేసులు పెట్టడం సిగ్గుచేటన్నారు. గ్రామగ్రామాన వైసీపీ శ్రేణులు ఇసుక అక్రమరవాణా అడ్డుకుంటామని చెప్పారు.

అర్ధరాత్రి వైసీపీ నాయకుడు ప్రసాద్ అరెస్ట్

కోట, నవంబర్ 1 ప్రభాతవార్త : కోట మండల మాజీ జడ్పిటిసి సభ్యులు ఉప్పల ప్రసాద్‌గౌడ్‌ను పోలీసులు అదుపులోకి తీసుకొని అరెస్టు చేశారు. బుధవారం రాత్రంతా ఆయనను పోలీసుస్టేషన్‌లో ఉంచడంతో గురువారం ఉదయం గుండెపోటుకు గురయ్యారు. ఈ నేపథ్యంలో తీరప్రాంత వైసీపీ నాయకులు, కార్యకర్తలు ప్రభుత్వాసుపత్రికి చేరుకున్నారు. అయితే ఉద్రిక్త పరిస్థితులు తలెత్తుతాయని ముందస్తు చర్యల్లో భాగంగా వాకాడు సిఐ హుస్సేన్‌బాషా, కోట, వాకాడు, చిట్టమూరు మండలాల పోలీసు బలగాలు ప్రభుత్వాసుపత్రి ప్రాంగణానికి చేరుకున్నాయి.

అర్హులందరూ పెన్షన్‌కు దరఖాస్తు చేసుకోండి : పాశం

గూడూరు, నవంబర్ 1 ప్రభాతవార్త : అర్హులైన ప్రతి ఒక్కరు పెన్షన్‌కు దరఖాస్తు చేసుకోవాలని గూడూరు ఎమ్మెల్యే పాశం సునీల్ కుమార్ పేర్కొన్నారు. శుక్రవారం గూడూరు పట్టణంలోని ఒకటవ వార్డులో ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల పంపిణీ కార్యక్రమం ఎమ్మెల్యే పాశం సునీల్ కుమార్ మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్వర రావుతో కలిసి నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సునీల్ కుమార్ మాట్లాడుతూ పెన్షన్ దారులకు నేరుగా పెన్షన్ వారి చేతికి అందించే అవకాశం కలగడం ఆనందంగా ఉందని పెన్షన్ దారులు కూడా వారి ఆనందాన్ని వ్యక్తం చేస్తున్నారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి సీనియర్ నాయకులు జోగి శివకుమార్, టిడిపి నాయకులు, అధికారులు, సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

రూ.5 లక్షలు ఆర్థిక సహాయం

చిల్లకూరు, నవంబర్ 1 ప్రభాతవార్త : మండలంలోని ముత్యాలపాడు గ్రామ పంచాయితీలో నాంచారం పేట గ్రామంలో మల్లవరపు హరిప్రసాద్‌ను అక్టోబర్ 22వ తేది అదే గ్రామానికి చెందిన వైసిపి కార్యకర్తలు దాడి చేసి హత్య చేసిన విషయం బాధాకరమని గూడూరు ఎమ్మెల్యే పాశం సునీల్ కుమార్ సొంతంగా ఐదు లక్షల రూపాయిలు ఆర్థిక సహాయాన్ని హరిప్రసాద్ కుటుంబ సభ్యులకు అందజేశారు. పార్టీ సీనియర్ నాయకులు చిల్లకూరు పట్టాభిరామిరెడ్డి, ప్రవీణ్ కుమార్ రెడ్డి, దాడిలో గాయపడ్డ చలగల కాటయ్య వారి కుటుంబ సభ్యులు ఉన్నారు.

మహిళల సేవలో దీపం -2 కార్యక్రమం

దొరవారిసత్రం, నవంబర్ 1 ప్రభాతవార్త : ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఎన్నికల సందర్భంగా టిడిపి, ఎన్డీఏ కూటమి ఇచ్చిన సూపర్ సిక్స్ పథకంలో భాగంగా ప్రారంభమైన ఉచిత గ్యాస్ కార్యక్రమం దొరవారిసత్రం మండలంలో దీపావళి కానుకగా మహిళలకు ఉచిత గ్యాస్ సిలిండర్‌లో భాగంగా దీపం-2 కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో వైఎస్ ఎంపిపి, మండల ఎంపిడిఓ, చెంగాలమ్మ గ్యాస్ ఏజెన్సీ వారు పాల్గొన్నారు. అనంతరం పల్లంపాడు గ్రామంలో లబ్ధిదారులైన ఒక మహిళకు ఉచిత గ్యాస్ సిలిండర్‌ను డోర్ డెలివరీని అందించారు. ఈ పంపిణీ కార్యక్రమంలో ఆర్ఐ ప్రవీణ్ రాయల్, విఆర్ఓ జ్ఞానేంద్ర తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా దీపావళి వేడుకలు

వెంకటగిరి, నవంబర్ 1 ప్రభాతవార్త : వెంకటగిరిలో ఘనంగా దీపావళి వేడుకలను ప్రజలు జరుపుకున్నారు. ఇంటి ముందు బాణాసంచా పేల్చి దీపాలు వేడుకలను జరిపారు. ఎమ్మెల్యే కురుగొండ్ల రామకృష్ణ ఇంటి ముందు పార్టీ నాయకులు కార్యకర్తలు కుటుంబ సభ్యులతో కలిసి దీపాలు సంబరాలు నిర్వహించారు. బాణాస

వైభవంగా అప్పలాయగుంటలో దీపావళి ఆస్థానం

వడమాలపేట, నవంబరు 1 ప్రభాతవార్త: అప్పలాయగుంటలోని ప్రసన్న వెంకటేశ్వర స్వామి ఆలయంలో దీపావళి ఆస్తానాన్ని వైభవంగా నిర్వహించారు. గురువారం దీపావళి పండుగ సందర్భంగా సుప్రభాతసేవతో స్వామి వారిని మేల్కొలిపిన అర్చకులు నిత్య కైంకర్యాలు భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. మూల వార్లు, ఉత్సవ విగ్రహాలకు పట్టు పీతాంబరాలతో పూలమాలలు, ఆభరణాలతో అలంకరింపచేశారు. అనంతరం ఉభయ దేవేరులతో ప్రసన్న వెంకటేశ్వర స్వామి వారు మాడవీధుల్లో ఊరేగారు. కార్యక్రమంలో ఆలయ అధికారి శివకుమార్, ప్రధాన అర్చకులు సూర్యకుమారాచార్యులు అర్చకులు, టీటీడీ సిబ్బంది పాల్గొన్నారు.

ఎన్నికల హామీ నిలబెట్టుకున్న ముఖ్యమంత్రి

వడమాలపేట, నవంబరు 1 ప్రభాతవార్త: మహిళల సంక్షేమమే కూటమి ప్రభుత్వ లక్ష్యంగా ఎన్నికల్లో ఇచ్చిన హామీని ముఖ్యమంత్రి చంద్రబాబు నిలబెట్టుకున్నారని జడ్పీటీసీ సభ్యులు మురళీధర్‌రెడ్డి తెలిపారు. శుక్రవారం దీపం-2 పథకంలో భాగంగా ఉచిత గ్యాస్ సిలిండర్లను అర్హులకు అందజేశారు. ఇప్పటికి 649 మంది మాత్రమే ఈకేవైసీ చేసుకున్నారన్నారు. కార్యక్రమంలో నాయకులు ధనంజయలునాయుడు, వెంకటయ్య, ఉమాపతిరావు, మునిశేఖర్, శేషాద్రి యాదవ్, హేమావతి, గురునాథంశెట్టి, శివరాయల్, ఉమాపతి, గరుడ భారత్ గ్యాస్ డిస్ట్రిబ్యూటర్ నాగేశ్వర రావు, వీఆర్‌వోలు పాల్గొన్నారు.

దీపం-2 ఉచిత గ్యాస్ సిలిండర్లు పంపిణీ

కేవీబీపురం, నవంబరు 1 ప్రభాతవార్త: రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సూపర్‌సిక్స్ పథకాల్లో ఒకటైన దీపం-2 ఉచిత గ్యాస్ సిలిండర్లు పంపిణీని ఎంపీడీవో శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా టీడీపీ నాయకుడు రామాంజులనాయుడు మాట్లాడుతూ మహిళల కష్టసుఖాల్లో పాలుపంచుకునే దిశగా రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు మహిళల కొరకు ఉచిత సిలిండర్ సరఫరా చేయడం జరిగిందని ఈ కార్యక్రమాన్ని మహిళలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో మండల అధ్యక్షుడు మునిలక్ష్మి నందకుమార్, గోపినాథ్‌రెడ్డి, మునస్వామి యాదవ్, సర్పంచ్‌లు వెంకటేశులు, దొరబాబునాయుడు, బాలాజీ, మాజీ సర్పంచ్ మనోహర్, రాజారెడ్డి, రవి జంగారెడ్డి, శివరావు, తహసీల్దార్ మునిరత్నం, ఎంపీడీవో రాధారాణి, ఏపీవో కుమారస్వామి, పంచాయతీ కార్యదర్శులు, ద్వాక్రా సంఘం అధికారులు, బీజేపీ అధ్యక్షులు మునిశేఖర్‌యాదవ్, జనసేన అధ్యక్షుడు థామస్, ఎస్సీ సెల్ అధ్యక్షులు సాథు, పలువురు పాల్గొన్నారు.

సాగునీటి సంఘ ఎన్నికకు అభ్యంతరాలు స్వీకరణ

విజయపురం, నవంబరు 1 ప్రభాతవార్త: సాగునీటి సంఘ ఎన్నికల్లో భాగంగా ఆయకట్టు రైతులు ఓటర్ల జాబితాలో అభ్యంతరాలను స్వీకరిస్తున్నట్టు తహసీల్దార్ కిరణ్ తెలిపారు. అభ్యంతరాలను మూడు రోజుల్లో తెలపాలని సూచించారు. మండలంలో మొత్తం 12 ఇరిగేషన్ చెరువులు ఉన్నాయని, వాటికి సాగు నీటి సంఘ అధ్యక్షులను ఎన్నికలు జరగనున్నట్లు తెలిపారు. పూర్తి వివరాలకు ఇరిగేషన్ ఏఈఈ ప్రశాంత్‌ని సంప్రదించాలన్నారు.

బూచివానత్తంలో బురదమైన రోడ్లకు మోక్షం

విజయపురం, నవంబరు 1 ప్రభాతవార్త: మండలంలోని బూచివానత్తంలో బురదమయమైన రోడ్లకు మోక్షం లభించింది. బురద మారిన రోడ్లకు సర్పంచ్ స్టోన్‌క్రషర్ నుంచి డస్ట్ తోలి రోడ్లపై చదును చేయడంతఓ కొంత వరకు ఉపశమనం లభించిందని గ్రామస్తులు తెలిపారు. గ్రామంలో శాశ్వతంగా సిమెంటు రోడ్డువేయాలనికోరుతున్నారు. రోడ్డుకిరువైపుల్లా మురుగునీటి కాలువ నిర్మాణం చేయాలని కోరుతున్నారు.

ఉచిత గ్యాస్ సిలిండర్లు పంపిణీ

విజయపురం, నవంబరు 1 ప్రభాతవార్త: రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సూపర్‌సిక్స్ పథకాల్లో ఉచిత గ్యాస్ సిలిండర్లు విజయపురం మండ లంలో పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. తహసీల్దార్ కిరణ్, భారత్ గ్యాస్‌నిర్వాహకుడు ప్రేమ్‌కుమార్, టీడీపీ నాయకులు రమేష్‌రాజు, దశరథరాజు, ముని భాస్కర్‌రాజు, గజేంద్రనాయుడు, మురళీనాయుడు, వినియోగదారులు పాల్గొన్నారు.

ఘంటసాల అభిమానికి సన్మానం

తిరుపతి, నవంబర్ 1 ప్రభాతవార్త: తెలుగుప్రజల,సినీగీతాల అభిమానులు,కళాకారుల గుండెల్లో నేటికీ ఘంటసాల చిరస్మరణీయుడుగా ఉన్నాడని, ఆయన లేకున్నా ఆయన పాడిన ఆధ్యాత్మిక, సినీపాటలు ప్రజల గుండెల్లో ఉన్నాయని రాయలసీమ రంగస్థలి ఛైర్మన్ గుండాల గోపీనాథరెడ్డి తెలిపారు. శుక్రవారం ఉదయం ప్రతినెల మొదటితారీఖున అమరగాయకుడు ఘంటసాల విగ్రహానికి రాయలసీమ రంగస్థలి కళాకారులు పాలాభిషేకం చేశారు. ఘంటసాల తెలుగుప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిన గాయకుడని కొనియాడుతూ నగరంలోని భవానీనగర్‌కూడలిలో ఉన్న ఘంటసాల విగ్రహానికి రాయలసీమ రంగస్థలి ఛైర్మన్ గుండాల గోపీనాథరెడ్డి, కళాకారులు కెఎన్ రాజా, అక్కిపల్లి మునికృష్ణయ్యయాదవ్, తొండమనాటి సుబ్రమణ్యంరెడ్డి, ఆంజనేయులు, చంద్రశేఖర్, కస్సాపద్మనాభం, సురేష్‌స్వామి, ఉపాధ్యాయుడు తిరుమలయ్య తదితరులు పుష్పాంజలి ఘటించారు. ఈ సందర్భంగా ఘంటసాల అభిమాని సుబ్రమణ్యంను సన్మానించారు.

జాతీయసమగ్రత పటేల్‌తోనే సాధ్యం : బిజెపి

తిరుపతి,నవంబర్ 1 ప్రభాతవార్త: దేశ ఐక్యతకు, సమగ్ర అభివృద్ధికి ఉక్కుమనిషి సర్దార్‌వల్లభాయ్‌పటేల్ చేసిన కృషి మరువలేనిదని తిరుపతి జిల్లా బిజెపి సాంస్కృతిక విభాగం కన్వీనర్ గుండాల గోపీనాథరెడ్డి తెలిపారు. దేశ విభజన తరువాత జరిగిన అల్లర్లను వల్లభాయ్ పటేల్ చాకచక్యంగా అణచివేశారన్నారు. తపాలకార్యాలయం సమీపంలోని పార్టీ కార్యాలయంలో వల్లభాయ్‌పటేల్ చిత్రపటానికి పూల మాలలు వేసి పుష్పాంజలి ఘటించారు.బిజెపి నాయకులు గుండాల గోపీనా థరెడ్డి,సుబ్రమణ్యంయాదవ్, తొండమనాటి సుబ్రమణ్యంరెడ్డి, రామకృష్ణ, వెంకటరత్నం, మల్లారపు రవిప్రసాద్, లక్ష్మయ్య, రాజశేఖర్ పాల్గొన్నారు.

4నుండి ఉమ్మడికుటుంబం జీతెలుగులో

తిరుపతి,నవంబర్ 1 ప్రభాతవార్త: కుటుంబనేపథ్యమే ప్రధానంగా ప్రసారం కానున్న ఉమ్మడికుటుంబం సరికొత్త సీరియల్ ఈనెల 4వతేదీ నుండి ప్రారంభంకానుంది. సోమవారం నుండి శనివారం వరకు మధ్యాహ్నం 12 గంటలకు జీ తెలుగులో ప్రసారమవుతుందని ప్రతినిధి ప్రసాద్‌గుప్త తెలిపారు. కొన్ని సీరియళ్ళు సమయం మార్పుచేయడం జరిగిందన్నారు.

భక్తిశ్రద్ధలతో శ్రీ కేదార గౌరీవ్రతం

పుత్తూరురూరల్, నవంబరు 1 ప్రభాతవార్త: పుత్తూరు పట్టణం, మండల పరిధిలోని పలు దేవాలయాల్లోని కేదార గౌరీవ్రతం భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. పట్టణంలోని శ్రీ కామాక్షి సమేత శ్రీ సదాశివేశ్వర స్వామి ఆలయంలో మహిళలు అధిక సంఖ్యలో హాజరై శ్రీ కేదార గౌరీవ్రతం భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఆలయంలోని శ్రీ కామాక్షిదేవి శ్రీ సదాశివేశ్వర సామికి, అలాగే ఆలయంలోని పరివార దేవతలకు కూడా ప్రత్యేక పూజలు చేశారు. భక్తులు అధిక సంఖ్యలో హాజరై అమ్మవారికి మంగళ హారతులు ఇచ్చి నోము నోచుకుని పూజలు చేశారు.

నేటి నుంచి శ్రీ సుబ్రహ్మణ్యస్వామి స్కంధ షష్టి ఉత్సవాలు

పుత్తూరురూరల్, నవంబరు 1 ప్రభాతవార్త: పుత్తూరు పట్టణంలోని శ్రీ వల్లిదేవసేన సమేత శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి 98వ సంవత్సరం స్కంధషష్టి ఉత్సవాలు శనివారం నుంచి ప్రారంభమవ్రతుందని ఆలయ ధర్మకర్త ఎం.సుందరం ఓ ప్రకటనలో తెలిపారు. ఈ ఉత్సవాలు 2 నుంచి 8వ తేదీ వరకు నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. ప్రతి రోజు స్వామి, అమ్మవార్లకు అభిషేకాలు, అలంకరణలు ప్రత్యేక అభిషేకాలు ఉంటాయని వివరించారు. ఇందు కోసం ఆలయాన్ని విద్యుత్ దీపాలంకరణ చలువ పందిళ్లు ఏర్పాటు చేశారు. 8వ తేదీ ఉదయం ప్రత్యేక అభిషేకాలు, అలంకరణలు అనంతరం స్వామి, అమ్మవార్లకు కల్యాణోత్సవం, మధ్యాహ్నం అన్నదాన కార్యక్రమం ఉంటుందని తెలిపారు.

ఎస్వీపీ కళాశాల ప్రిన్సిపల్‌గా నరసింహవర్మ

తొట్టంబేడు, నవంబర్ 1 ప్రభాతవార్త : శ్రీస్వామి విద్యాప్రకాశనంద ప్రభుత్వ పురుషుల డిగ్రీ కళాశాల ప్రధానాచార్యులుగా డా.కె.నరసింహవర్మ శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు.ఈసందర్భంగా కళాశాల సిబ్బంది ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు. ఈసందర్భంగా నరసింహవర్మ ఈ కళాశాలలోనే పూర్వ విద్యార్థిగా మరియు కళాశాలలో జువాలజీ అద్యాపకులగా పనిచేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కళావాల అభివృద్ధికి కృషి చేస్తానని అందరి సహకారంతో ముందుకు తీసుకెళ్తానన్నారు. విద్యార్థుల సంఖ్య, ఉత్తీర్ణతశాతంపెంపుకు తోడ్పాటును అందిస్తానన్నారు.

టెన్నిస్ పోటీల్లో విక్రమ్ విద్యార్థి ప్రతిభ

తొట్టంబేడు, నవంబర్ 1 ప్రభాతవార్త : 68వ స్కూల్ గేమ్స్ ఫెడేషన్ ఆఫ్ ఏపి2024-25 అంతర్ జిల్లాల టెన్నిస్ ఛాంపియన్‌షిప్ పోటీలు కాకినాడలో గత నెల 28 నుంచి 30వ తేదీ వరకు జరిగిన పోటీల్లో విక్రమ్ కళాశాల విద్యార్థి బి.కరుణకుమార్(ఇంటర్ ద్వితీయ సంవత్సరం) రాష్ట్ర స్థాయిలో ప్రథమస్థానం సాధించి బంగారు పథకం సాధించి జాతీయ స్థాయి పోటీలకు అర్హత సాధించి నందుకు కళాశాల డైరెక్టర్ డాక్టర్ జి.చంద్రశేఖర్, కరస్పాండెంట్ కె.మునిలక్ష్మి మరియు కళాశాల అద్యాపకులు, అద్యాపకేతరులు అభినందించారు.

రోడ్డు ప్రమాదంలో రాంబట్లపల్లి వాసి మృతి!

తొట్టంబేడు, నవంబర్ 1 ప్రభాతవార్త : రోడ్డు ప్రమాదంలో రాంట్లపల్లి వాసి సిహెచ్.మోహన్(41) తిరుపతిలోని ఓ ప్రైవేటు కంపెనీలో ఉద్యోగం చేస్తున్నాడు. మోహన్‌రెడ్డి నారాయణాద్రి ఆస్పత్రి నుంచి తిరుచానూరు వెళ్ళే మార్గంలో రాత్రి పాలకోసం వెళ్తుండగా ఎదురుగా వచ్చిన ఆవును తప్పించబోయి ప్రమాదవ శాత్తు కిందపడడంతో తలకు తీవ్రగాయాలయ్యాయి అక్కడికక్కడే మృతి చెందాడు. తిరుచానూరు పోటీసులు కేసునమోదు చేసి మృతదేహాన్ని పోస్టుమార్టంకు తరలించి మృతదేహాన్ని కుటుంబసభ్యులకు అప్పగించారు. మోహన్‌రెడ్డి మృతితో గ్రామంలో విషాదచాయలు అలముకున్నాయి. మృతుని కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని కోరుతున్నారు.

కేదార గౌరీ వ్రతంలో పాల్గొన్న మాజీ చైర్మెన్

శ్రీకాళహస్తి,నవంబర్ 1 ప్రభాతవార్త : శ్రీకాళహస్తీశ్వరాలయంలో శుక్రవారం నిర్వహించిన కేదారగౌరీ వ్రతం కార్యక్రమాల్లో మాజీ ధర్మకర్తల మండలి చైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు పాల్గొన్నారు. అమ్మవారి ఆశీస్సుల కోసం పూజించారు. తరువాత స్వామి అమ్మవార్ల ఆలయంలో దర్శించుకున్నారు.

విద్యాహక్కు చట్టంపై అవగాహన

-బాలల హక్కుల కమిషన్ చైర్మెన్ అప్పారావు

శ్రీకాళహస్తి,నవంబర్ 1 ప్రభాతవార్త : రాష్ట్రంలో విద్యార్థులకు బాలలకు విద్యా హక్కుచట్టంపై అవగా హన కల్పించుటకు, చిన్నారులకు చైతన్యం కల్పించుటకు విస్తృత స్థాయిలో ప్రచారం నిర్వహిస్తున్నట్లు బాలల హక్కుల కమిషన్ చైర్మెన్ కేశలి అప్పారావు వివరించారు. శ్రీకాళహస్తీశ్వరాలయంలో స్వామి అమ్మవార్లకు దర్శనం చేసుకున్న ఆయన ప్రభాతవార్తతో మాట్లాడుతూ జిల్లాలో విస్తృతంగా పర్యటించి కార్యక్రమాలు నిర్వహించినట్లు తెలిపారు. ప్రభుత్వాలు బాలల కోసం వారికి పలు సదుపాయాలు కల్పించారన్నారు.తాను జిల్లాలో విద్యాహక్కు చట్టంపై అవగాహన కల్పించుటకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. కొందరు బాలలు నిర్లక్ష్యానికి గురౌతున్నారన్నారు. వారికి పునరావస సదుపాయాలు కల్పిస్తున్నట్లు వివరించారు. ముఖ్యంగా రక్షణకు సంబంధించి పోక్సో యాక్టుపై అవగాహన కల్పించుటకు ప్రయత్నిస్తున్నామన్నారు.

దేశం సీనియర్ నాయకుడు మృతి!

శ్రీకాళహస్తిరూరల్,నవంబర్ 1 ప్రభాతవార్త శ్రీకాళహస్తి మండలంలో సీనియర్ తెలుగుదేశం నాయకుడు, బొజ్జల గోపాల కృష్ణారెడ్డికి చేదోడు వాదోడుగా మన్ననలందుకొని తెలుగుదేశం పార్టీలో కీలకంగా వ్యవహరించి పార్టీ విజయానికి కృషి చేసిన నాగంపల్లి ముత్తారెడ్డి శుక్రవారం మృతి చెందారు. ఆయన మృతికి స్థానిక శాసనసభ్యుడు బొజ్జల వెంకట సుధీర్‌రెడ్డి సంతాపం తెలిపారు. ఆయన మృతదేహంపై తెలుగుదేశం పార్టీ జెండా కప్పి నివాళులందించారు. ఎంఎల్‌ఏతో పాటు మాజీ మార్కెట్ కమిటి చైర్మెన్ రంగినేని చెంచయ్యనాయుడు పాల్గొన్నారు.

3న కొత్త ఇఓ బాధ్యతల స్వీకరణ

శ్రీకాళహస్తి,నవంబర్ 1 ప్రభాతవార్త : శ్రీకాళహస్తీశ్వరాలయనూతన ఇఓగా బాపిరెడ్డి ఈ నెల 3 ఆదివారం ఉదయం బాధ్యతలు స్వీకరించనున్నట్లు ఆర్‌జెసి ఎస్ ఎస్‌చంద్రశేఖర్ ఆజాద్ శుక్రవారం ప్రకటించారు.ఉదయం ఆయన స్వామి అమ్మవార్లను దర్శించుకొని బాధ్యతలు స్వీకరిస్తారని ఆజాద్ పేర్కొన్నారు. నుడా వైస్ చైర్మెన్‌గా పని చేసిన బాపిరెడ్డిని ప్రభుత్వం నియమించింది. శుక్రవారం దేవాదాయశాఖ కమిషనర్ నుంచి ఉత్తర్వులు వెలువడ్డాయన్నారు.

శివయ్య సేవలో గుజరాత్ జడ్జి

శ్రీకాళహస్తి,నవంబర్ 1 ప్రభాతవార్త : శ్రీకాళహస్తీశ్వరాలయంలో వెలసిన వాయులింగేశ్వరుని శుక్రవారం గుజరాత్ హైకోర్టు జడ్జి కుటుంబసభ్యులతో దర్శించుకున్నారు. జడ్జి సిహెచ్ మనవీంద్రనాథ్ రాయ్ కుటుంబసభ్యులతో రాగా వారికి దక్షిణ గోపురం వద్ద ఎఇఓ సతీష్‌మాలిక్ వేదపండితులతో ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు. పూజల అనంతరం అంతరాలయ దర్శనం చేసుకున్నారు.వారికి గురుదక్షిణామూర్తి ఆలయం వద్ద వేదపండితులతో ప్రత్యేక ఆశీర్వచనాలు, తీర్థ ప్రసాదాలు అందించారు.

నేటి నుంచి కార్తిక మాసం ప్రారంభం

శ్రీకాళహస్తి,నవంబర్ 1 ప్రభాతవార్త : శ్రీకాళహస్తీశ్వరాలయంలో శుక్రవారం స్వయంభుగా వెలసిన వాయులింగేశ్వరునికి కోటి బిల్వార్చన,దేవేరిజ్ఞాన ప్రసూనాంబ అమ్మవారికి కోటి కుంకుమార్చన, సాయంత్రం కార్తీక దీపం వెలిగించటం జరిగింది. గతం కన్నా భిన్నంగా తిరుపతి ఆర్‌జెసి, శ్రీకాళహస్తీశ్వరాలయ ఇఓ ఎస్ ఎస్ చంద్రశేఖర్‌ఆజాద్ స్వామి అమ్మవార్లకు కార్తీక మాసం పూర్తిగా ప్రతి రోజూ నిత్య లక్షార్చన కార్యక్రమాలకు శ్రీకారం చుట్టారు. సాధారణంగా కార్తీక మాసంలో శివాలయాలకు భక్తులు విశేషంగా వస్తారని అంతేకాక శివాలయంలో దీపం వెలిగిస్తే ఎంతో పుణ్యం వస్తుందని, ప్రయోజనకరంగా ఉంటుందని ఇఓ చంద్రశేఖర్ ఆజాద్ వివరించారు. శ్రీకాళహస్తీశ్వరాలయంలో ఆది నుంచి దీపాలు వెలిగించే సంప్రదాయం ఉందన్నారు. ఈ నెల 20 నుంచి 29 వరకు లక్ష కుంకుమార్చన,బిల్వార్చనలు నిర్వహించనున్నారు.ఇందుకు ఏర్పాటు చేస్తున్నారు. కార్తీక మాసం చివరి రోజు స్వర్ణముఖి నదీ హారతులు నిర్వహించుటకు నిర్ణయించారు. ఈ మేరకు ఆలయ ఇఓ చంద్రశేఖర్ ఆజాద్ ఆలయార్చకులు, స్థలపతి,ప్రధానార్చకులు సూచిస్తూ ఈ మహత్తర కార్యక్రమం జరగాలంటే కావాల్సిన ఏర్పాట్లు చేపట్టుటకు అనుమతించారు.

ఘనంగా ఏఐటియుసి 105 ఆవిర్భావ దీనోత్సవం

తిరుపతి హెల్త్, నవంబర్ 1 ప్రభాతవార్త : ఏఐటియుసి 105 ఆవిర్భావ దినోత్సవం దేశ వ్యాప్తంగా పండుగ వాతావరణం జరుగుతుంది. ఈ సందర్భంగా తిరుపతి రుయా ఆసుపత్రిలో ఆవిర్భావ దినోత్సవం జెండా ఆవిష్కరణ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఏఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి రాధాకృష్ణ, ఏపి మెడికల్ ఎంప్లాయిస్ రాష్ట్ర కార్యదర్శి గిరిబాబు, ఎన్జీవో ప్రెసిడెంట్ సురేష్ బాబు, మెడికల్ కాంట్రాక్ట వర్కర్స్ జిల్లా కార్యదర్శి మహేంద్ర, వీఆర్ఓ బ్రాంచ్ కార్యదర్శి ప్రభాకర్, లోకేష్, పురుషోత్తం, రూపాదేవి తదితరులు పాల్గొన్నారు.

ఆంధ్రప్రదేశ్‌కి అవతరణ దినం కనుమరుగైంది : రోజా

నగరి, నవంబరు 1 ప్రభాతవార్త: ఆంధ్రప్రదేశ్‌కి అవతరణ దినం కనుమరుగైందని మాజీ మంత్రి రోజా అన్నారు. శుక్రవారం ఎక్స్ వేదికగా ఆమె ఈ మేరకు స్పందించారు. ఈ సందర్భంగా విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడుతూ రాష్ట్రానికి పొరుగు రాష్ట్రాలైన తెలంగాణ, కర్ణాటక, తమిళనాడు, ఒడిశాలు అవతరణ దినోత్సవాన్ని నిర్వహించుకుంటుందని అయితే ఆంధ్రప్రదేశ్‌కి అవతరణ దినం కనుమరుగైందన్నారు. నవంబరు 1న నిర్వహించే అవతరణ దినోత్సవాన్ని నిర్వహించకుండా ఆరు కోట్ల ఆంధ్రులను, ఆంధ్ర రాష్ట్రాన్ని ముఖ్యమంత్రి అవమానించారన్నారు. జగనన్న ప్రభుత్వంలో ఐదేళ్ళ పాటు నవంబరు 1న ఆంధ్రప్రదేశ్ అవతరణ దినోత్సవం సందర్భంగా నిర్వహించామన్నారు. ప్రస్తుతం ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్ అవతరన దినోత్సవం నిర్వహించక పొట్టిశ్రీ రాములుప్రాణత్యాగాన్ని అవహేళన చేశారన్నారు. ఇంతటి దారుణం రాష్ట్రంలో ఎప్పుడూ జరగలేదన్నారు. ఇలా చేసినందుకు ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రి ప్రజలకు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు.

మాజీ మంత్రి ఇంట దీపావళి వేడుకలు

నగరి, నవంబరు 1 ప్రభాతవార్త: మాజీమంత్రి రోజా ఇంట గురువారం దీపావళి సందడి నెలకొంది. దీపావళిని పురస్కరించుకుని ఆమె కుటుంబ సభ్యులతో పాటు చిచ్చుబుడ్డీలు భూ చక్రాలు, కాకరొత్తులు కాలుస్తూ ఆనందంగా దీపావళి పండుగను జరుపుకున్నారు. సాంప్రదాయ పద్ధతిలో ఇంటి వద్దే కేదార గౌరీ, దనలక్ష్మి వ్రతమాచరించారు. వాహనాలకు ఆయుధ పూజ చేశారు. పండుగ ప్రసాదాలను అందరికి పంచిపెట్టారు. అందరికి దీపావళి శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆమె భర్త రోజా సెల్వమణి, కుమారుడు కృష్ణకౌశిక్ తదితరులు పాల్గొన్నారు.

ఉచిత గ్యాస్ సిలిండర్లు పంపిణీ చేసిన ఆర్డీవో

నగరి, నవంబరు 1 ప్రభాతవార్త: రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సూపర్‌సిక్స్ పథకాల్లో ఒకటైన దీపం-2 ఉచిత గ్యాస్ సిలిండర్లు పంపిణీని నగరి ఆర్డీవో వై.భవానీశంకరి శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా స్థానిక మెప్మా కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆర్డీవో మాట్లాడుతూ మహిళల కష్టసుఖాల్లో పాలుపంచుకునే దిశగా రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు మహిళల కొరకు ఉచిత సిలిండర్ సరఫరా చేయడం జరిగిందని ఈ కార్యక్రమాన్ని మహిళలు సద్వినియోగం చేసుకోవాలని ఆమె కోరారు. ఈ సమావేశంలో టీడీపీ నాయకులు జ్యోతినాయుడు, గుణశేఖర్, సురేష్, బాలాజీలు మాట్లాడుతూ అట్టడుగున ఉన్న పేద కుటుంబాలకు చెందిన మహిళల అభ్యున్నతి కొరకే ఉచిత సిలిండర్లు పంపిణీ చేయడం హర్షనీయమని ఎన్నికల ముందు మహిళలకు ఇచ్చిన సూపర్‌సిక్స్ పథకాల్లో భాగంగా ఒక్కొక్కటిగా అమలు పరచడం జరుగుతుందన్నారు. తహసీల్దార్ రవికుమార్, మున్సిపల్ కమిషనర్ కృష్ణారెడ్డి, ఎంపీడీవో సతీష్, మెప్మా అధికారులు, గ్యాస్ ఏజెన్సీ నిర్వాహకులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

బొగ్గు లారీలో మంటలు...తప్పిన ప్రమాదం

వడమాలపేట, నవంబరు 1 ప్రభాతవార్త: బొగ్గు తీసుకెళుతున్న లారీ టైర్ పగిలిపోవడంతో మంటలు చెలరేగాయి. ఫైర్ అధికారులు సకాలంలో వచ్చి మంటలను అదుపు చేయడంతో పెద్ద ప్రమాదం తప్పింది. ఈ సంఘటన వడమాలపేట మండల పరిధిలోని అంజేరమ్మ కనుమలో గురువారం చోటు చేసుకుంది. పుత్తూరు ఫైర్ ఆఫీసర్ నేతాజీ కథనం మేరకు... తమిళనాడు నుంచి బొగ్గును తీసుకెళుతున్న లారీ టైరు అంజేరమ్మ కనుమ వద్ద పగిలిపోయి మంటలు చెలరేగాయి. లారీ నుంచి మంటలు వస్తున్న విషయం పుత్తూరు ఫైర్ ఆఫీస్‌కి సమాచారం అందించారు. స్పందించిన నేతాజీ తన సిబ్బందితో సంఘటనా స్థలానికి చేరుకుని మంటలను పూర్తిగా అదుపు చేశారు. దీంతో పెద్ద ప్రమాదం తప్పిందని ప్రయాణికులు ఊపిరి పీల్చుకున్నారు. ఫైర్ సిబ్బంది రామస్వామి, మనోజయ్య, శరత్ బాబు, శ్రీధర్, బాల నరసింహులు పాల్గొన్నారు.

తిరుపతి డివిజన్

తుమ్మలగుంటలో నరకచతుర్థి వేడుకలు

తిరుపతిరూరల్,నవంబర్ 1 ప్రభాతవార్త: తిరుపతిరూరల్ తుమ్మలగుంటలో నరకచతుర్థిశి వేడుకలను మాజీ ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. తమిళనాడు రాష్ట్రం శివకాశి నుంచి ప్రత్యేకంగా టపాయకాయలతో 15 అడుగుల ఎత్తు, 5అడుగుల వెడల్పుతో రూపుదిద్దుకున్న నరకాసూర ప్రతిమ తయారు చేయించారు. నరకాసూర ప్రతిమ తయారీలో 7మంది కార్మికులు 7రోజుల పాటు శ్రమించి, తయారు చేసినట్లు తెలిపారు. ప్రతి ఏటా తుమ్మలగుంటలో నరకాసూర వధ కార్యక్రమాన్ని చూపర్లకు కనువిందు చేసేవిధంగా నిర్వహించడం అనవాయితీ. నరకాసూర వధను తిలకించటానికి చుట్టు పక్కల గ్రామస్తులు పెద్దఎత్తున తరలివచ్చారు.

నాలుగు శతాబ్దాల శివాలయ శిథిలాలు

చంద్రగిరి, నవంబర్ 1 ప్రభాతవార్త: నాలుగు శతాబ్దాల శివాలయ శిథిలాలను కాపాడుకోవాలని పురావస్తు పరిశోధకుడు, ప్లీచ్ ఇండియా ఫౌండేషన్ సిఈఓ డాక్టర్ ఈమని శివనాగిరెడ్డి అన్నారు. ఎస్వీ యూనివర్శిటీ విశ్రాంత తెలుగుశాఖాధిపతి, ప్రముఖ రచయిత, పేటశ్రీ అందించిన సమాచారంతో.. మండల పరిధిలోని శానంబట్ల వద్ద స్వర్ణముఖీనది ఒడ్డున 400 ఏళ్ళ నాటి శిథిలాలను శుక్రవారం ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 16-17 శతాబ్దాల నాటి ఒక ఫర్లాంగ్ పొడవు, అడుగున్నర వెడల్పు గల రాతికోట గోడ ఆనవాళ్ళతో పాటు వరదలకు నేలమట్టమైన శివాలయ శిథిలాలను పేటశ్రీతో కలసి పరిశీలించారు. చారిత్రాత్మక చంద్రగిరి నుండి వెంకటపతి రాయలు పాలిస్తున్న కాలంలో ఈ ప్రాంతం మట్ల అనంతరాజు ఆధీనంలో వుండేదన్నారు. విజయనగర సైన్యం భటుల శిబిరం ఇక్కడ వుండేదని కాలక్రమంలో సైన్య బట్టల గ్రామం శానంబట్ల అయ్యిందని అన్నారు. చారిత్రక ఆధారాలను పరిగణలోకి తీసుకుని కోటగోడలు, ఆలయ శిథిలాలను పునరుద్ధరించి భావితరాలకు అందించాలని శానంబట్లకు చెందిన టిడిపి నాయకుడు ముడిపల్లి సురేష్ రెడ్డి, పంచాయతీ సర్పంచ్ యశోద శంకర్ యాదవ్‌లకు సూచించారు. ఈ కార్యక్రమంలో చరిత్ర పరిశోధకులు పాములపాటి శ్రీనాథ్‌రెడ్డి, ప్రకాష్, శ్రీకాంత్ యాదవ్ పాల్గొన్నారు.

మహిళా సంక్షేమమమే ప్రభుత్వ లక్ష్యం

-టిడిపి మండల అధ్యక్షుడు తిరుమలరెడ్డి

రామచంద్రాపురం, నవంబర్ 1 ప్రభాతవార్త: మహిళా సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యమని టిడిపి మండల అధ్యక్షుడు తిరుమలరెడ్డి అన్నారు. శుక్రవారం కుప్పం బాదూరులో తహశీల్దార్ వెంకటరమణతో కలసి ఆయన ఉచిత గ్యాస

గూడూరులో రౌడీరాజ్యం!

- ఎంఎల్‌సి మేరిగ మురళీధర్ ఆరోపణ

కోట, నవంబర్ 1 ప్రభాతవార్త : గూడూరు నియోజకవర్గంలో రౌడీరాజ్యం నడుస్తోందని ఎంఎల్‌సి మేరిగ మురళీధర్ ఆరోపించారు. గురువారం కోట ప్రభుత్వాసుపత్రిలో చికిత్స పొందుతున్న కోట మండల మాజీ జడ్పిటిసి సభ్యులు ఉప్పల ప్రసాద్‌గౌడ్‌ను మురళీధర్ పరామర్శించారు. అనంతరం విలేఖరులతో మాట్లాడుతూ కొత్తపట్నం పంచాయతీలో పేద కూలీలకు ఉపాధి పనులు చూపాలని, చేసిన పనులకు డబ్బులివ్వాలని అడిగినందుకు ఉప్పల ప్రసాద్‌గౌడ్‌పై అక్రమ కేసు పెట్టారని విమర్శించారు. దీనికితోడు పోలీసులు అత్యుత్సాహం చూపి ప్రసాద్‌గౌడ్‌ను అదుపులోకి తీసుకున్నారని చెప్పారు. అదేవిధంగా చిల్లకూరులో పోలీసుల నిర్లక్ష్యం కారణంగా ఓ వ్యక్తి హత్యకు గురయ్యాడని ఆరోపించారు. నియోజకవర్గంలో రోజురోజుకు శాంతిభద్రతలు క్షీణిస్తున్నాయని చెప్పారు. మరోపక్క సాక్షాత్తు సీఎం చంద్రబాబు ఇసుక విషయంలో తెలుగుదేశం పార్టీ నాయకుల జోక్యం ఉంటే తిరగబడండని చెప్తున్నా ఈ నియోజకవర్గంలో ఆ పార్టీ నాయకులు గ్రావెల్, ఇసుక దోచుకుంటున్నారని ఆరోపించారు. వ్యవస్థలను తప్పుదోవపట్టిస్తున్నారని తెలిపారు. అధికారం ఎల్లప్పుడూ ఒకరికే ఉండదని అధికారులు గుర్తుంచుకోవాలన్నారు. తప్పు చేసిన ప్రతి అధికారిని న్యాయస్థానం ముందు నిలబెడతామన్నారు. 2027లో జమిలి ఎన్నికలు వస్తున్నాయని, టిడిపి నాయకులకు ప్రజలు తగిన గుణపాఠం నేర్పుతారన్నారు. ఆయన వెంట మండల వైసీపీ కన్వీనర్ పలగాటి సంపత్‌కుమార్‌రెడ్డి, సిద్ధవరం సొసైటీ మాజీ ఛైర్మన్ పాదర్తి రాధాకృష్ణారెడ్డి, నేదురుమల్లి హరిశ్చంద్రారెడ్డి, చిల్లకూరు సాయిప్రసాద్‌రెడ్డి తదితరులు ఉన్నారు.

నేటి నుంచి ఆలయ దర్శన వేళల్లో మార్పు

శ్రీకాళహస్తి,నవంబర్ 1 ప్రభాతవార్త : శ్రీకాళహస్తీశ్వరాలయంలో కార్తీక మాసం సందర్భంగా దర్శన వేళల్లో మార్పు చేయటానికి స్థానిక స్థలపతి డాక్టర్ ఎస్ఎంకె స్వామినాధన్ ఇచ్చిన సూచన మేరకు దేవాదాయశాఖ ఈ నెల 14 నుంచి డిసెంబర్ 12వరకు ఆలయ దర్శన వేళల్లో మార్పులు చేస్తూ ఉత్తర్వులు ఇవ్వటం జరిగింది. ఈ మేరకు శుక్రవారం ఆలయ ఇఓ ఎస్ ఎస్ చంద్రశేఖర్ ఆజాద్ సిబ్బందికి ఉత్తర్వులు జారి చేస్తూ సోమవారాల్లో ప్రత్యేక నిఘా ఏర్పాటు చేయటం జరిగింది. ఈ నెల 2 నుంచి శ్రీకాళహస్తీశ్వరుని ఆలయంలో దర్శన వేళలు, పూజలకు సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి. కార్తీకమాసం సమయ పాలన ఆచరిస్తూ భక్తులకు సదుపాయాలుకల్పించాలని ఆదేశించారు. ఉదయం 4గంటలకు ఆలయం తెరచుట,మంగళవాయిద్యాలు 4.15గంటలకు గోపూజ, తిరుమంజనం,ఉదయం 4.30గంటలకు సుప్రభాత సేవ, ఉదయం 5 గంటల నుంచి సర్వదర్శనం, ఉదయం 5గంటలకు మొదటి కాలాభిషేకం, ఉదయం 6గంటలకు రెండవ కాలాభిషేకం, ఉదయం 10గంటలకు మూడవ కాలాభిషేకం, సాయంత్రం 3.30గంటలకు ప్రదోష కాలాభిషేకం, మహాన్యాసపూర్వక ఏకాదశ రుద్రాభిషేకం, రాత్రి 9గంటలకు ఏకాంత సేవను నిర్వహించుటకు ఇఓ చంద్రశేఖర్ ఆదేశించారు.ఈ మేరకు ప్రత్యేకంగా విధుల నిర్వహణకు సిబ్బందిని నియమించినట్లు వివరించారు.



5న నాగుల చవితి :

శ్రీకాళహస్తీశ్వరాలయంలో ఈ నెల 5న నాగుల చవితిని నిర్వహించుటకు దేవస్థానం తీర్మానించింది.ఈ మేరకు అమలు చేయాల్సిన అంశాలకు సంబంధించి ఇఓ చంద్రశేఖర్ ఆజాద్ అధికారులు, అర్చకులతో సమీక్షించారు. ఈ మేరకు శుక్రవారం ఆయన మాట్లాడుతూ ఆలయంలో నిర్వహించే ధార్మిక కార్యక్రమాలకు అత్యధిక ప్రాధాన్యత ఇస్తున్నట్లు తెలిపారు.

పేదల సంక్షేమమే ఎన్డీఏ ప్రభుత్వ లక్ష్యం : ఎమ్మెల్యే

బాలాయపల్లి, నవంబర్ 1, ప్రభాతవార్త : పేదల సంక్షేమమే ఎన్డీఏ ప్రభుత్వ లక్ష్యమని ఎమ్మెల్యే కురుగొండ్ల రామకృష్ణ తెలిపారు. బాలాయపల్లి తహశీల్దార్ కార్యాలయ ఆవరణలో సూపర్ సిక్స్ పథకంలో భాగంగా మహిళలకు దీపం 2 గ్యాస్ సిలిండర్లను ఎమ్మెల్యే కురుగొండ్ల రామకృష్ణ అందజేశారు. అనంతరం సిలిండర్ల వాహనాలను జెండా ఊపి లాంచనంగా ప్రారంభించారు. బాలాయపల్లి తహశీల్దార్ కార్యాలయ ఆవరణలో సూపర్ సిక్స్ పథకంలో భాగంగా మహిళలకు దీపం -2 పథకాన్ని లాంఛనంగా ఎమ్మెల్యే కురుగొండ్ల రామకృష్ణ ప్రారంభించి ఉచితంగా కురుగొండ్ల రామకృష్ణ ప్రారంభించి ఉచితంగా అందజేశారు. బాలాయపల్లి మండలంలో 3539 మంది మహిళలకు వీరందరికీ సంవత్సరానికి మూడు సిలిండర్లు ఇస్తామని తెలిపారు. బాలాయపల్లిలో షాపింగ్ కాంప్లెక్స్ ఏర్పాటు చేసే స్థలాన్ని ఎమ్మెల్యే రామకృష్ణ తహశీల్దార్ శ్రీనివాసులు పరిశీలించారు. మన్నూరు గ్రామంలలో కొంత మంది మేత పోరంబోకు భూమిని ఆక్రమించి అమ్మేశారని, కొంత మంది సాగు చేసుకుంటున్నారని మన్నూరు గ్రామస్తులు ఎమ్మెల్యేకు ఫిర్యాదు చేశారు. ఈ సిలిండర్ల పంపిణీ కార్యక్రమంలో ఎంపిడివో డిజే వినీల్ కుమార్, డిప్యూటీ తహశీల్దార్ శిరీష, సిఎస్‌డిటి నరేస్, మండల పార్టీ అధ్యక్షులు రావి మస్తాన్ నాయుడు, టిడిపి నేతలు రావి సత్యం నాయుడు, సిసి నాయుడు, వెంకటాద్రి, కె. రామచంద్ర నాయుడు, కోటేశ్వర గౌడ్, మురళి, సర్పంచి దట్టం అంజలి, కూని శ్రీహరి, దాసరి ప్రభాకర్ నాయుడు, రాజగోపాల్ నాయుడు తదితరులు పాల్గొన్నారు.

నలుగురు గంజాయి స్మగ్లర్లు అరెస్ట్

- రూ.5 లక్షలు విలువ చేసే గంజాయి స్వాధీనం

తడ, నవంబర్ 1 ప్రభాతవార్త : ఆంధ్రా నుంచి తమిళనాడుకు అక్రమంగా గంజాయి తరలిస్తున్న తమిళనాడు మురాను తడ పోలీసులు గురువారం పట్టుకున్నారు. వారి వద్ద నుంచి రూ.5 లక్షలు విలువ చేసే 46 కిలోల గంజాయిని స్వాధీనం చేసుకున్నారు. తిరుపతి జిల్లా ఎస్పీ సుబ్బరాయుడు ఆదేశాల మేరకు అడిషనల్ ఎస్పీ కె.రవి మనోహరాచారి సూచనలతో నాయుడుపేట డిఎస్పీ జి.చెంచుబాబు పర్యవేక్షణలో ఈ దాడులు చేశారు. డిఎస్పీ చెంచుబాబు కథనం మేరకు, ఈ పట్టుబడిన వారిలో తమిళనాడుకి చెందిన ఎస్.రాజరాజన్, ఎస్.తమిళ్‌మణి, ఎస్.సారథి, టి.రమేష్ ఉన్నారు. వీరు గంజాయి తీసుకొని తడ రైల్వే స్టేషన్ వద్ద గల పార్కింగ్ ప్లేస్ వద్ద వివిధ రకాల బ్యాగులతో గంజాయి తరలించేందుకు సిద్ధంగా ఉండగా సూళ్లూరుపేట సీఐ మురళీకృష్ణ, తడ ఎస్ఐ కొండపనాయుడు తమ సిబ్బందితో దాడులు చేశారు. వీరి వద్దనున్న 46 కేజీల గంజాయిని, మూడు సెల్‌ఫోన్లను స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు డిఎస్పీ చెంచుబాబు వెల్లడించారు.

స్టేషన్ బెయిల్ పొందిన ఎంపి మిథున్ రెడ్డి

పలమనేరు,నవంబర్ 1 ప్రభాతవార్త: పలమనేరు డిఎస్పీ ప్రభాకర్ వద్ద శుక్రవారం ఎంపి మిథున్ రెడ్డి షూరిటీ పత్రాలను సమర్పించి స్టేషన్ బెయిల్ పొందడం జరిగింది.ఈ మేరకు డిఎస్పీ మాట్లాడుతూ పుంగనూరులో జూలై 18న నమోదైన కేసులో ఎంపి మిథున్ రెడ్డితో పాటు మరి కొందరిపై కేసు నమోదు కావడం జరిగిందన్నారు.దీనిపై వారు హైకోర్టులో దాఖలు చేసి పిటీషన్ పై కోర్టు ఆదేశాలను జారీచేయడం జరిగిందని దీంతో ఎంపి మిథున్ రెడ్డి షూరిటీ పత్రాలను సమర్పించి స్టేషన్ బెయిల్ పొందారని తెలిపారు.ఎంపి మిథున్ రెడ్డి పలమనేరు చేరుకోవడంతో నియోజకవర్గ వైకాపా నాయకులు గంటావూరు నుండి ఆయన వాహనాలతో పాటు ద్విచక్రవాహనాలతో డిఎస్పీ కార్యాలయం చేరుకున్నారు. డిఎస్పీని కలసిన అనంతరం స్థానిక నియోజకవర్గంలోని పరిస్థితులపై నాయకులతో సమీక్షించారు.ఈ కార్యక్రమంలో ఆయనతోపాటు చిత్తూరు జిల్లా జెడ్పీ చైర్మన్ వాసు,పలమనేరు మాజీ ఎమ్మెల్యే వెంకటేగౌడా, నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

సూపర్‌సిక్స్ అమలు సిఎం చంద్రబాబు ధ్యేయం: ఎమ్మెల్యే

శ్రీరంగరాజపురం, నవంబర్ 1 ప్రభాతవార్త: ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు సూపర్‌సిక్స్ అమలు చేసి ప్రజలను అన్ని రకాలుగా అభివృద్ధి చేయడం సిఎం నారా చంద్రబాబునాయుడు ధ్యేయమని జిడినెల్లూరు ఎమ్మెల్యే డాక్టర్ డిఎం థామస్ అన్నారు. శ్రీరంగరాజపురంలో శుక్రవారం ఎమ్మెల్యే విఎం థామస్ దీపం-2 గ్యాస్ కనెక్షన్ల పంపిణీ కార్యక్రమంను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గత ప్రభుత్వం తెలుగుదేశం కార్యకర్తలపై ఉక్కుపాదం మోపిందన్నారు. ఈ ప్రభుత్వం కక్ష సాధింపు చర్యలకు పాల్పడదని కేవలం అభివృద్ధి అజెండాగా అడుగులు వేసి రాష్ట్రం, జిల్లాను అన్ని రంగాల్లో అగ్రగామిగా తీర్చిదిద్దడానికి కంకణం కట్టుకుని పని చేస్తోందన్నారు. సిఎం చంద్రబాబునాయుడు నిరుపేదలకు పలు సంక్షేమ పథకాలు అందించడానికి ఇప్పటికే శ్రీకారం చుట్టారని, మిగిలిన పథకాలను సైతం వీలైనంత త్వరగా అమలు చేసి ఇది మంచి ప్రభుత్వం అని పేరు తెచ్చుకుంటారని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు గంథమనేని జయశంకర్‌నాయుడు, జిల్లా పార్టీ నాయకులు గంథమనేని రాజశేఖర్‌నాయుడు, గ్యాస్ డీలర్ ఝూన్సీ, నాయకులు భాస్కర్‌నాయుడు, సిద్ధయ్యశెట్టి, సూరిరెడ్డి, ఎస్ఐ సుమన్, తహసిల్దారు లోకనాధపిళ్లై, ఎంపిడిఓ మోహన్‌మురళీ, కార్యకర్తలు పాల్గొన్నారు.

కాణిపాకంలో వైభవంగా శ్రీకేదారి మంగళగౌరీ వ్రతం

కాణిపాకం, నవంబర్ 1 ప్రభాతవార్త: దీపావళి పండుగ పర్వదినం సందర్భంగా ప్రముఖ పుణ్యక్షేత్రమైన కాణిపాకం శ్రీవరసిద్ధి వినాయకస్వామివారి దేవస్థానంలో శుక్రవారం మహిళలు పెద్దఎత్తున శ్రీకేదారీ మంగళగౌరీ వ్రతంను నిర్వహించారు. దేవస్థానం అనుబంధ ఆలయమైన శ్రీమరగదాంబిగా సమేత మణికంఠేశ్వ రాలయంలో ఆశ్వయుజ అమావాస్య రోజున ఉదయం 9 గంటల నుండి ఈవ్రతాన్ని మహిళలు అత్యంత భక్తి శ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా ఆలయ అర్చకులు మండపంలో అమ్మవారి ప్రతిమను పసుపుతో తయారు చేసి వుంచి అలంకరించి ప్రత్యేకపూజలు చేశారు. ఈసందర్భంగా పిండి వంటలు, పండ్లను అమ్మవారికి నైవేద్యంగా సమర్పించి ప్రత్యేకపూజలు నిర్వహించారు. అనంతరం గౌరీదేవి వ్రతం మహత్యం, వ్రతం ఆచరించడం వల్ల కలిగే శుభ ఫలితాల గురించి అర్చకులు, వేదపండితులు భక్తులకు వివరించారు. అనంతరం మహిళా భక్తులకు తీర్థ, ప్రసాదాలను అందజేశారు. ఈకార్యక్రమంలో పరిసర గ్రామాలకు చెందిన మహిళలు, ఆలయ అధికారులు, ఉభయదారులు, అర్చకులు, వేదపండితులు పాల్గొన్నారు.

వరకట్న వేధింపులకు మరో అబల బలి!

- ఆత్మహత్యాయత్నంకు పాల్పడిన వివాహిత మృతి

కుప్పం, నవంబర్ 1 ప్రభాతవార్త : వరకట్న వేధింపులకు మరో అబల బలైన సంఘటన శుక్రవారం చోటు చేసుకుంది. ఈసంఘటనకు సంబంధించి అర్బన్ సిఐ జిటి నాయుడు తెలిపిన మేరకు వివరాలిలా.. కుప్పం మండలం పైనాసి గ్రామానికి చెందిన సంతోష్ (32)కు కుర్మానిపల్లికి చెందిన ధనలక్ష్మి (20)తో ఏడాదిన్నర క్రితం వివాహమైందన్నారు. వీరికి ఓ ఆడబిడ్డ సంతానం కలిగిందన్నారు. ఈ నేపథ్యంలో ధనలక్ష్మి ఆడబిడ్డకు జన్మనివ్వడంతో ఆమె భర్తతో కుటుంబీకులు వేధించేవారన్నారు. ఈ నేపథ్యంలో ధనలక్ష్మి తమతో ఉండాల ంటే మరింత సొమ్ము చెల్లించాలని సంతోష్ డిమాండ్ చేసేవాడన్నారు. ఈ విషయంగా గ్రామంలో ఇటీవల పెద్దలు పంచాయతీ నిర్వహించగా సంతోష్ తన భార్య, అత్తలను దూషించాడన్నారు. దీన్ని తట్టుకోలేకపోయిన ధనలక్ష్మి గతనెల 21వతేది విషం తాగి ఆత్మహత్యాయత్నానికి పాల్పడిందన్నారు. చికిత్స నిమిత్తం ఆమెను కుటుంబీకులు హుటాహుటిన కృష్ణగిరి ఆస్పత్రికి తరలించారన్నారు. ఈ నేపథ్యంలో చికిత్స పొందుతున్న ధనలక్ష్మి శుక్రవారం మృతి చెందిందన్నారు. మృతురాలి తల్లి వనిత ఫిర్యాదు మేరకు వరకట్న వేధింపుల కింద కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సిఐ జిటి నాయుడు తెలిపారు. కాగా ధనలక్ష్మి మృతితో కుర్మానిపల్లి గ్రామంలో విషాద ఛాయలు అలుముకున్నాయి.

శ్రీ శ్రీనివాస స్పోర్ట్స్ కాంప్లెక్స్‌లో తనిఖీ చేసిన శాప్ ఛైర్మన్

తిరుపతి క్రీడ, నవంబర్ 1 ప్రభాతవార్త : శ్రీ శ్రీనివాస స్పోర్ట్స్ కాంప్లెక్స్‌ను శాప్ ఛైర్మన్ అనిమిని రవినాయుడు శుక్రవారం ఆకస్మిక తనిఖీలు చేసారు. కాంప్లెక్స్‌లో వున్న స్విమ్మింగ్ పూల్, బాత్రూంలో నీట్‌గా లేకపోవడంతో గట్టిగా మందలించారు. స్విమ్మింగ్ పూల్ చుట్టు పక్కల ఉన్న ప్రతి స్థలమును నీటుగా ఉంచుకోవాలని చెప్పారు. అదే కాకుండా గేమ్స్‌ను పరిశీలించారు. స్కేటింగ్ రింగ్, టెన్నిస్ కోర్టు, మల్లీ మినీ స్పోర్ట్స్ కాంప్లెక్స్ కొత్తగా నిర్మిస్తున్నారు. వీటి గురించి వివరాలు అడిగి తెలుసుకున్న శాప్ ఛైర్మన్ డిఎస్‌డి ఓ. సయ్యద్ సాహెబ్, డిఎస్ఏ కోచ్‌లు, టిడిపి నాయకులు మహేష్ యాదవ్, వివేక్ చౌదరి, హరికృష్ణ యాదవ్, హేమంత్ రాయల్, ఆనంద్ గౌడ్, రంజిత్, ప్రేమ్ కుమార్ యాదవ్, తదితరులు పాల్గొన్నారు.

ఉచిత గ్యాస్ సిలిండర్ పంపిణీ

పాకాల, నవంబర్ 1 ప్రభాతవార్త : పాకాల మండలంలోని దామలచెరువు పంచాయతీల్లో తిరుపతి జాయింట్ కలెక్టర్ శుభం బన్సల్‌తో కలిసి శుక్రవారం ఎమ్మెల్యే పులివర్తి నాని దీపం-2 మొదటి ఉచిత సిలిండర్ పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించారు. సభను ఉద్దేశించి ఎమ్మెల్యే నాని మాట్లాడుతూ ఇంటికి దీపం ఇల్లాలు అని ఆమె ఇంట్లో సుఖ సంతోషాలతో ఉండి ఆమె కళ్ళల్లో వెలుగులు నింపడమే తమ కూటమి ప్రభుత్వ లక్ష్యమని, మహిళలు స్వశక్తితో తమ కాళ్లపై తాము నిలబడే విధంగా ఆర్థికంగా వాళ్లని నిలబెట్టేందుకు రాబోయే రోజుల్లో స్థానికంగా గార్మెంట్ కంపెనీలు ఏర్పాటు చేసే విధంగా భూ సేకరణ కార్యక్రమం జరుగుతుందని త్వరలో కంపెనీలు ఏర్పాటు చేస్తామని అలాగే దామల చెరువులో భూగర్భ డ్రైనేజీ వ్యవస్థ ఏర్పాటు చేస్తామని నాని తెలిపారు. చంద్రగిరి నియోజకవర్గంలో సుమారు 66 వేల మంది లబ్ధిదారులకు దీపం పథకం ద్వారా ఉచిత గ్యాస్ సిలిండర్లను పంపిణీ చేస్తున్నట్లు వివరించారు. తిరుపతి జాయింట్ కలెక్టర్ శుభం బన్సల్ మాట్లాడుతూ ఉచిత గ్యాస్ సిలిండర్ పొందటానికి ప్రతి ఒక్కరు ఖచ్చితంగా గ్యాస్ ఏజెన్సీ ద్వారా ఇకేవైసి చేసుకోవాలన్నారు. కొంత మంది మహిళలకు ఉచిత సిలిండర్‌లను ఎమ్మెల్యేతో కలిసి జాయింట్ కలెక్టర్ పంపిణీ చేశారు. అనంతరం గ్యాస్ సరఫరా వాహనాలను జెండా ఊపి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కూటమి పార్టీల నాయకులు, యువత, మహిళలు, ఉచిత సిలిండర్ల లబ్ధిదారులు పాల్గొన్నారు.

నూతన వస్త్రాల్లో నిత్యకల్యాణచక్రవర్తి

-వేడుకగా దీపావళి ఆస్థానం



తిరుమల,నవంబర్ 1 ప్రభాతవార్తప్రతినిధి: శ్రీవేంకటేశ్వరస్వామి ఆలయంలో గురువారం రాత్రి వైఖానస ఆగమోక్తంగా దీపావళి ఆస్థానం జరిగింది. ఆలయంలోపల బంగారువాకిలిలో గరుడాళ్వార్ సన్నిధిలో నిర్వహించారు. శ్రీవేంకటేశ్వరస్వామి మూలమూర్తికి, శ్రీదేవిభూదేవిసమేత మలయప్పస్వామి ఉత్సవ మూర్తులకు నూతన పట్టువస్త్రాలు అలంకరించారు. రూపాయి హారతి ఇచ్చి స్వామివారి ఆశీస్సులందుకున్నారు. టిటిడి పెద్దజీయంగారు, చిన్నజీయంగారు. టిటిడి ఈఓ శ్యామలరావు దంపతులు, అదనపు ఈఓ చిరుమామిళ్ళ వెంకయ్యచౌదరి దంపతులు, ఆలయ డిప్యూటీ ఇఓ లోకనాథం,ఆలయ ప్రధాన అర్చకుడు వేణుగోపాలదీక్షితులు, ఆలయ పేష్కార్ రామకృష్ణ, అర్చకులు పాల్గొన్నారు. తిరుపతిలోని గోవిందరాజస్వామి ఆలయం, కోదండరామ ఆలయంలో దీపావళి ఆస్థానం జరిగింది.

అమావాస్య ఉత్సవంలో ఇఓ దంపతులు

శ్రీకాళహస్తి,నవంబర్ 1 ప్రభాతవార్త : శ్రీకాళహస్తీశ్వరాలయంలో నిర్వహించే గ్రామోత్సవాల్లో కార్యనిర్వహణాధికారులు పాల్గొనటం విశేషం. గతంలో ఏ కార్యనిర్వహణాధికారులు లేని విధంగా ఈ ఏడాది రెండు నెలలుగా నిర్వహిస్తున్న గ్రామోత్సవాల్లో ఇఓ తిరుపతి ఆర్‌జెసి ఎస్ ఎస్ చంద్రశేఖర్ ఆజాద్ పాల్గొనటం విశేషం. సాధారణంగా ఉత్సవం ప్రారంభోత్సవంలో ఆలయంలో తిరిగి ఉత్సవాన్ని అధికారులతో పంపే వారు. కానీ దసరా ఉత్సవాల్లో పార్వెటి ఉత్సవంలో సాంస్కృతిక కార్యక్రమాలే కాకుండా చివరి వరకు ఇఓ ఆజాద్ పాల్గొనటం గమనించదగ్గ విషయం. కాగా గురువారం రాత్రి నిర్వహించిన అమావాస్య ఉత్సవంలో ఇఓ దంపతులు నాలుగుమాడా వీధుల్లో పాల్గొనటం ప్రత్యేక సంతరించుకకుంది. ఆయనతో పాటు డెప్యూటి ఇఓ ఎన్ ఆర్ కృష్ణారెడ్డి, టెంపుల్ ఇన్స్పెక్టర్ సుదర్శనం నాయుడు,శానిటరీ ఇన్స్పెక్టర్ వెంకటస్వామి, సురేష్‌రెడ్డి రాజా తదితరులు పాల్గొన్నారు.

5న నాగులచవితి -రాత్రికి పెద్దశేషవాహనసేవ

తిరుమల,నవంబర్ 1 ప్రభాతవార్తప్రతినిధి: నాగులచవితి పర్వదినం 5వతేదీ మంగళవారం రోజు తిరుమలలో వేడుకలు జరుగుతాయి. శ్రీవారి ఉత్సవమూర్తి మలయప్పస్వామి ఏడుతలల పెద్దశేషుని వాహనంగా చేసుకుని ఆ రోజు రాత్రి ఊరేగనున్నారు. దీపావళి పర్వదిన ఆస్థానం వేడుకగా జరుపుకున్న నాల్గవరోజు నాగులచవితి పర్వదినం రావడం, పెద్దశేషునిపై ఆలయ మాఢవీధుల్లో ఊరేగడం ప్రత్యేకత. స్వామివారికి శేషుడే వాహనంగా భుజాలపై మోయడం దాసభక్తికి ప్రతీక.

సరిహద్దులో దినేష్ హత్య... శవం వెలికితీత

సత్యవేడు, నవంబరు 1 ప్రభాతవార్త: సత్యవేడు-ఊత్తుకోట ఆంధ్ర సరిహద్దు చెన్నేరి గ్రామం సమీపంలో గుట్టుచప్పుడు కాకుండా పూడ్చివేసిన శవాన్ని గురువారం ఇటు ఆంధ్ర, అటు తమిళనాడు పోలీసు అధికారుల ఆధ్వర్యంలో వెలికి తీశారు. సత్యవేడు ఎస్ఐ రామస్వామి కథనం మేరకు... ఆంధ్ర సరిహద్దు తమిళనాడు పట్టణంలో ధనశేఖర్ కుటుంబం నివసిస్తుంది. ఈ నేపథ్యంలో తన కుమారుడు దినేష్ కనిపించడం లేదంటూ రెండు నెలల క్రితం తండ్రి ధనశేఖర్ ఊత్తుకోట పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేయడంతో కేసు నమోదు చేశారు. ఈ క్రమంలో అక్కడ పోలీసు అధికారులు దీనిపై విచారణ ప్రారంభించడంతో కొందరు అనుమానితులను అదుపులోకి తీసుకున్నారు. ఇందులో భాగంగానే ధనశేఖర్ కుమారుడు దినేష్‌ని హత్య చేసి మూడో కంటికి తెలియకుండా పూడ్చివేసినట్లు తమిళనాడు పోలీసుల విచారణలో సమాచారాన్ని రాబట్టారు. దీంతో శవాన్ని గుర్తించి వెలికి తీయడానికి ఊత్తుకోట పోలీసు అధికారులు సత్యవేడు సీఐ మురళీనాయుడు, ఎస్ఐ రామస్వామిని, రెవెన్యూ అధికారులను సంప్రదించి సమాచారాన్ని ఇచ్చారు. ఈ నేపథ్యంలో ఎస్ఐ రామస్వామి, స్థానిక తహసీల్దార్ సుబ్రహ్మణ్యం, సీనియర్ అసిస్టెంట్ సురేష్ అధికారుల బృందం సంఘటనా స్థలంకు చేరుకున్నారు. అదే సమయంలో ఊత్తుకోట సీఐ దేవరాజ్ బృందం కూడా అక్కడికి చేరుకోవడం జరిగింది. తదనంతరం ప్రభుత్వ వైద్యులు, పోలీసు, రెవెన్యూ అధికారులు సమక్షంలో పూడ్చిన శవాన్ని సిబ్బంది వెలికి తీశారు. అనంతరం తహసీల్దార్ సుబ్రహ్మణ్యం ఆధ్వర్యంలో పంచనామాలు నిర్వహించిన తరువాత మృతదేహాన్ని బాధిత తల్లిదండ్రులకు అప్పగించారు. తాగిన మైకంలో కొందరు యువకుల మధ్య ఘర్షణ ఏర్పడిన క్రమంలో యువకుడు దినేష్(20)ను హతమర్చి శవాన్ని చెన్నేరి సరిహద్దుకు తీసుకొచ్చి పూడ్చి వేసినట్లు ఈ సందర్భంగా సత్యవేడు ఎస్ఐ రామస్వామి తెలిపారు. కాగా తమిళనాడు ఊత్తుకోట డీఎస్పీ శాంతి పర్యవేక్షణలో ఈ కేసు దర్యాప్తు కొనసాగుతోంది.

వ్యాస రచన పోటీలో ప్రతిభ కనబరిచిన ఎస్.అర్షిత

తిరుపతి కార్పొరేషన్, నవంబర్ 1 ప్రభాతవార్త : తిరుపతిలో పోలీసుల అమరవీరుల సంస్మరణ దినోత్సవంలో భాగంగా శుక్రవారం నిర్వహించిన వ్యాసరచన పోటీల్లో విద్యార్థులు పాల్గొన్నారు. ఈ వ్యాసరచన పోటీల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు ఎస్పి ఎల్. సుబ్బరాయుడు చేతులు మీదుగా బహుమతులు అందజేశారు. ఈ వ్యాసరచన పోటీల్లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన ఎస్. స్వప్న కుమార్తె ఎస్. అర్షితకు ఎస్పి చేతుల మీదుగా బహుమతులు అందజేసి అభినందించారు.

ఎన్టీఆర్ పేరు చిరస్మరణీయం : ఎమ్మెల్యే భానుప్రకాశ్

పుత్తూరు, నవంబరు 1 ప్రభాతవార్త : తెలుగు జాతి వున్నంత కాలం ఎన్టీఆర్ అనే పేరు చిరస్మరణీయంగా వుంటుందని నగరి ఎమ్మెల్యే గాలి భానుప్రకాశ్ అన్నారు. అమెరికాలోని జార్జియా రాష్ట్రంలోని అట్లాంటా నగరంలో రాష్ట్ర ఐటి, విద్యా శాఖా మంత్రి నారా లోకేష్‌తో కలిసి ప్రవాస భారతీయులు ఏర్పాటు చేసిన ఎన్టీఆర్ విగ్రహావిష్కరణ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఒకపుడు మద్రాసీలుగా పిలిచే తెలుగు వాళ్లకు గుర్తింపు స్వర్గీయ ఎన్టీరామారావు ప్రత్యేక గుర్తింపు తీసుకువచ్చారని తెలిపారు. ప్రాంతీయ పార్టీ పెట్టి కేంద్రంలో ప్రధాన ప్రతిపక్ష పాత్ర పోషించిన ఘనత ఎన్టీఆర్‌కే దక్కుతుందన్నారు. అలాంటి మహనీయుడు వారసుడిగా నారా లోకేష్ యువగళం పాదయాత్రతో రాష్ట్రమంతా తిరిగి టిడిపి అధికారంలోకి తీసుకువచ్చారని తెలిపారు. కార్యక్రమంలో ఎమ్మెల్యేలు వెనిగండ్ల రాము, యార్లగడ్డ వెంకట్రావు, కాకర్ల సురేష్, టిడిపి ఎన్ఆర్ఐ సంఘం అధ్యక్షుడు కోమటి జయరామ్ తదితరులు పాల్గొన్నారు.

మహిళల జీవితాల్లో వెలుగులు : విజయ్‌బాబు

పుత్తూరు, నవంబరు 1 ప్రభాతవార్త : దీపావళి పండుగ సందర్భంగా ఏటా మూడు ఉచిత వంట గ్యాస్ సిలిండర్ల పథకాన్ని ప్రారంభించి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మహిళల జీవితాల్లో వెలుగులు నింపారని టిడిపి రాష్ట్ర కార్య నిర్వాహక కార్యదర్శి పోతుగుంట విజయ్ బాబు అన్నారు. శుక్రవారం స్థానిక అంబేద్కర్ సర్కిల్‌లో చంద్రబాబునాయుడు చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ పథకం ద్వారా తిరుపతి జిల్లాలో 600307 మందికి లబ్ది చేకూరుతుందన్నారు. మహిళల జీవితాల్లో వెలుగులు నింపాలనే సంకల్పంతో లోటు బడ్జెట్‌లో వున్నప్పటికీ రాష్ట్ర వ్యాప్తంగా ఈ పథకానికి సంవత్సరానికి రూ. 2684 కోట్లు చంద్రబాబు నాయుడు ఖర్చు పెడుతున్నారని తెలిపారు. కార్యక్రమంలో నాయకులు రవినాయుడు, నాగరత్నం, కుమార్‌రెడ్డి, శేఖర్‌రెడ్డి, రవి యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

మృతుని కుటుంబానికి పరామర్శ:

ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన గంజి లోకేష్ కుటుంబానికి శుక్రవారం టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి పోతుగుంట విజయ్‌బాబు తన ప్రగాఢ సంతాపం తెలిపారు. మండలంలోని గొల్లపల్లి గ్రామంలోని మృతుని ఇంటికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించారు. మృతుని అక్క తెలుగుదేశం పార్టీ నాయకురాలు అయిన గంజి మల్లీశ్వరిని